విశాలాంధ్ర కృష్ణా జిల్లా

కులాలు వేరైనా అందరూ ఐక్యంగా ఉండాలి

విశాలాంధ్ర-కృత్తివెన్ను : కులాలు వేరైనా అందరూ ఐక్యంగా ఉండాలని, మానవతా దృక్పథంతో సామరస్యంగా మెలగాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ ప్రజలను కోరారు. మంగళవారం మధ్యాహ్నం ఆయన అధికారులతో కలిసి కృత్తివెన్ను మండలం చిన్న గొల్లపాలెం బీచ్ వద్ద కొన్ని కులాల మధ్య తలెత్తిన భూ సమస్యలను విచారించారు. భూ సమస్య ప్రాంతాన్ని పరిశీలించి ఆయా కుల సంఘ పెద్దలు, గ్రామస్తులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత 50 ఏళ్ల కిందట గ్రామానికి తీర ప్రాంతంలో ఉన్న అన్ సర్వే ల్యాండ్ ను ఎస్సీ వర్గానికి చెందినవారు పంచుకున్నారని, అయితే ఆ భూమిని ఎస్సీయేతరులు దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారని అందిన పిర్యాదు మేరకు ఇక్కడకు రావడం జరిగిందన్నారు. ఈ సమస్యపై ఇరు వర్గాలతో మాట్లాడి వాస్తవ పరిస్థితులను తెలుసుకుంటామన్నారు. సమస్య పరిష్కారానికి రెవెన్యూ అధికారులతో చర్చించి అందరికీ న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.కులాలు, మతాలు వేరైనా మనుషులంతా ఒకటేనన్నారు. కులాలపరంగా దూషించుకోవటం, గొడవపడి గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా సామరస్యంగా మెలగాలని సూచించారు.ఈ పర్యటనలో బందరు ఆర్డిఓ ఎం వాణి, డి.ఎస్.పి అబ్దుల్ సుభాని, తహసిల్దార్ రామకోటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ పెనుమాల సునీల్, సురగాని బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలి : డీఎంహెచ్ఓ

విశాలాంధ్ర-బంటుమిల్లి :- వైద్యసిబ్బంది మరింత అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు మరింత సేవ చేయాలని కృష్ణాజిల్లా వైద్యాధికారి జి. గీతాబాయి అన్నారు. మంగళవారం బంటుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ప్రస్తుతం జరుగుతున్న స్టాప్ క్యాంపెనింగ్, డెంగ్యూ నివారణ మాసోత్సవాలు, ఎల్ సి. డిసి ప్రోగ్రాంల అమలు, అడల్ట్ బి సి జి వ్యాక్సినేషన్ ప్రోగ్రాంలను పరిశీలించారు. ఇన్ పేషంట్, అవుట్ పేషెంట్ ఇమ్యునైజేషన్ అమలుతో పాటు పలు రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలను చేశారు. దోమల నివారణతో పాటు సీజనల్ జ్వరాలు డయేరియా లాంటివి ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, శరీరంపై ఉండే వివిధ మచ్చల పరిశీలనతో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు వికే పవన్ కుమార్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు...

మచిలీపట్నానికి మహర్దశ

బందరులో అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణంపై అధ్యయనానికి కేంద్రం అధికారుల బృందం రాక

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : మచిలీపట్నానికి ఎన్నో ఏళ్లుగా పట్టిపీడిస్తున్న మురుగు సమస్యను పరిష్కరిం చేవిధంగా ఎంపీ బాలశౌరి చర్యలు చేపట్టారు. కృష్ణాజిల్లాకు కేంద్ర బిందువైన బందరులో డ్రైనేజీ సమస్య కారణంగా అనేక సంవత్సరాలుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపాటి వర్షం కురిస్తే.... స్థానిక ప్రజలతోపాటు, వివిధ పనుల నిమిత్తం జిల్లా కేంద్రానికి వచ్చే ప్రజలు నానా అవస్థలు పడాల్సి వస్తోంతి. అనేక రోడ్లు జలమయం కావడం, ఇళ్ల మధ్య మోకిలిలోతు నీరు నిలిచిపోయి ప్రజలు అల్లాడిపోయేవారు. ఈ సమస్య ను గత ప్రభుత్వ హయాంలో గుర్తించిన బాలశౌరి కేంద్ర ప్రభుత్వ నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారు. వెంటనే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి బందరు ప్రజల అవస్థలను వివరించి సుమారు 350 కోట్ల వ్యయంతోడ్రైయిన్ నిర్మాణ పనులు ప్రారంభించాలని భావించారు. కానీ అప్పటి ఎమ్మెల్యే, ప్రస్తుత మాజీ ఎమ్మెల్యే పేర్ని నానా ఈ పనులు ముందుకు సాగకుండా అడ్డుకున్నాడు. అయితే తాజా గా కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఎంపీ బాలశౌరి మరోసారి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు చేపట్టారు.

కేంద్ర బృందం రావడానికి కారణం ఇదే

మచిలీపట్నం నగరం సముద్రానికి మధ్య భౌగోళికంగా వ్యత్యాసం ఉండటం వల్ల అన్ని నగరాల్లో నిర్మించినట్లు ఇక్కడ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడం సాధ్యం కాదు. దీంతో కేంద్రం నుంచి నిపుణుల బృందాన్ని ఎంపీ బాలశౌరి రప్పించారు. మంగళవారం నుండి రెండు, మూడు రోజులు బందరు పట్టణంలోని అన్ని ప్రాంతాలను పరిశీలించి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం సాధ్యాసాధ్యాలపై క్షుణ్ణంగా అధికారులు పరిశీలన చేయనున్నారు. దీనిలో భాగంగా ఎంపీ బాలశౌరి అభ్యర్ధన మేరకు ఢిల్లీ నుంచి సిఇఇపిహెచ్ఓ నుంచి డా. రమాకాంత్, మినిస్ట్రీ ఆఫ్ అర్బన్ అఫైర్స్ నుంచి ఆరిత్రదాసు, చీఫ్ ఇంజనీర్ ఆంజనేయులు, ఇతర సాంకేతిక సిబ్బంది మచిలీపట్నం కి మంగళవారం వచ్చారు. కేంద్ర బృందానికి మచిలీపట్నం మున్సిపల్ సిబ్బంది కూడా పూర్తి సహకారం అందిస్తున్నారు. ఇటు మున్సిపల్ అదికారులు, అటు మున్సిపల్ అధికారులు కలిసి ఈ డ్రైనేజీ ఏర్పాటు అంశాన్ని కొలిక్కి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టారు. ఈ పనులు వేగవంతంగా జరుగుతుండటంతో ప్రజలు సైతం త్వరలో మురుగు సమస్యకు పరిష్కారం లభిస్తుందని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గతంలో ప్రతి పనినీ అడ్డుకున్న మాజీ ఎమ్మెల్యే

మచిలీపట్నం ఎంపీగా బాలశౌరి 2019లో గెలుపొందారు. అప్పట్లోనే బందరు డ్రైనేజీ సమస్యను స్థానిక ప్రజలు ఎంపీ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే ఎంపీ కేంద్ర మంత్రితో పలుమార్లు భేటీ అయ్యారు. వారిని సుమారు రూ.350 కోట్ల వరకు నిదులు ఇచ్చేలా ఒప్పించారు. ఈ నేపథ్యంలో డ్రైనేజీ వ్యవస్థనిర్మాణంపై కేంద్ర బృందం అధ్యయనం చేసేందుకు బందరు వచ్చేందుకు కూడా సిద్ధమైంది. ఇదే అంశంపై కేంద్ర బృందం పలుమార్లు మచిలీపట్నం మున్సిపల్ అధికారులకు లేఖలు కూడా రాశారు. డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడితే మచిలీపట్నానికి మహర్దశ వచ్చినట్లే అని ప్రజలు భావిస్తున్నారు.

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి వరాల జల్లు : ఎంపీ బాలశౌరి

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : పార్లమెంట్ సమావేశంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ అభివృద్ధికి సూచికగా ఉందని బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి అభిప్రాయపడ్డారు. కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్ర ప్రదేశ్‌కు పెద్దపీట వేయడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు. కేంద్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం, రాష్ట్ర కూటమి విజయభేరి మోగించడంలో కీలక సాత్ర వహించిన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వలన ప్రముఖ స్థానం ఆంధ్రకు దక్కిందన్నారు. రాజదాని అమరావతి అభివృద్ధికి ఈ బడ్జెట్‌లో 15వేల కోట్ల రూపాయలు కేటాయించడం కాకుండా అవసరాన్ని బట్టి భవిష్యత్తులో మరిన్ని అదనపు నిధులు ఇస్తామని చెప్పడం అమరావతి నిర్మాణం కోసం బహుళ సంస్థల ద్వారా నిదులు ఏర్పాటు చేస్తామని చెప్పడం శుభ పరిణామం అన్నారు. ఆంధ్ర ప్రజల జీవనది , జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిదులతో నిర్మిస్తామని అనడం ఎంతో బాగుందన్నారు. రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర లోని వెనుక బడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజి ఇస్తామన్నారు. హైదరాబాద్ బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి నిధులు ఏర్పాటుచేస్తామన్నారు. పూర్వోదయ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక ప్రాజెక్టులు, విశాఖ చెన్నై పారిశ్రామిక కారిడార్ లోని నోడ్‌లకు ప్రత్యేక సాయం అందిస్తామన్నారు. పారిశ్రామిక కేంద్రాలుగా కొప్పర్తి, ఓర్వకల్లు ల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. నీరు, విద్యుత్తు, రోడ్ అండ్ రైల్వే ప్రాజెక్టులకు దశల వారీగా నిదులు, టాప్ 500 ప్రైవేట్ కంపెనీలలో 1 కోటిమంది యువతకు నెలకు రూ.5000తో ఇంటెర్న షిప్, టూరిజం అభివృద్ధికి గయా కారిడార్, మహాబోది టెంపుల్ కారిడార్, కాశీ కారిడార్‌ల ఏర్పాటు చేయడం, మహిళల కొరకు బంగారం వెండి పై దిగుమతి శుంకం తగ్గింపు, మొబైల్ ఫోన్‌లు, చార్జర్లపై కస్టమ్స్ సుంకం తగ్గింపు మొదలైనవి ప్రజలకు మేలు చేస్తాయని పేర్కొన్నారు.

ఇసుక లారీలు స్వాధీనం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలో ఇసక అక్రమ రవాణా జరుగుతున్న రెండు 10 టైర్ల లారీలను స్వాధీనం చేసుకుని సీజ్ చేసామని ఎస్పై పి హేమ సుష్మిత మంగళవారం విలేకరులకు తెలిపారు. చల్లపల్లిలో ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు వచ్చిన సమాచారంతో బైపాస్ రోడ్ లో రూట్ వాచ్ నిర్వహించి ఎటువంటి బిల్లులు లేకుండా సరఫరా చేస్తున్న ఆ రెండు లారీలకుచట్టం ప్రకారం ఒక్కొక్క లారీకి 25వేల రూపాయలచొప్పున రెండింటికి 50వేల రూపాయలు జరిమానావిధించినట్లు ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఉచిత ఇసుక సరఫరా అక్రమ రవాణా నిర్వహిస్తేమొవ్వ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలో మొవ్వ, ఘంటసాల, చల్లపల్లి మండలాలలోచట్టపరమైన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

పోర్టు, రైలు, రోడ్డు మార్గాలకు భూసేకరణ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, పోర్టు కనెక్టివిటీ రైలు, రోడ్డు మార్గాల ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ సమస్యలు పరిష్కరించాలని జిల్లాకలెక్టర్ డీకె. బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ పోర్టు మేరీ టైం బోర్డు రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించి మచిలీపట్నం గ్రీన్ ఫీల్డ్ పోర్టు అభివృద్ధి పనుల్లో భాగంగా పోర్టు కనెక్టివిటీ రైలు, రోడ్డు మార్గాల ఏర్పాటుకు అవసరమైన భూ సేకరణ సమస్యలపై సమీక్షించారు. ఈ సమావేశంలో కలెక్టర్ బందరు పోర్టు నిర్మాణ పనుల పురోగతిపై ఆరా తీసారు. పనులు వేగవంతం చేయాలన్నారు. బందరు పోర్టు కనెక్టివిటీ రైలు, రోడ్డు మార్గాల నిర్మాణానికి అవసరమైన భూసేకరణలో సమస్యలు పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. తదుపరి ఎలాంటి లీగల్ సమస్యలు రాకుండా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయాలని, అనంతరం డ్రాఫ్ట్ డిక్లరేషన్ (డిడి) జారీ చేయాలని రెవెన్యూ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఏవైనా కోర్టు కేసులు పెడితే అడ్మిషన్ టైంలోనే నిబంధనలు సంపూర్ణంగా కోర్టుకు సమర్పించి తర్వాత పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. గత సమావేశపు మినిట్స్ అంశాల వారీగా తీసుకున్న చర్య నివేదికలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలీ శర్మ, డిఆర్ఓ కె. చంద్రశేఖరరావు, పోర్టు ఎండి ప్రతాపరెడ్డి, మ్యారీ టైం బోర్డు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట్రావు, మెరైన్ డివిజన్ డిఈఈ ఎం. శివయ్య , కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ సూపరిటెండెంట్ తేజేశ్వర రావు, తహసీల్దార్ వెంకటేశ్వరరావు, పోర్టు డిపిఆర్‌కు సంబంధించి రైట్స్ ప్రతి నిదులు విశ్వనాథన్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక యోగా శిక్షణ తరగతులు

సంపూర్ణ ఆరోగ్యానికి యోగ ఎంతగానో ఉపకరిస్తుందని, ఉద్యోగులు ప్రతి ఒక్కరూ యోగా శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లాకలెక్టర్ డీకె. బాలాజీ పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం నగరంలోని జడ్పీ కన్వెన్షన్ హాల్‌లో తొలిసారిగా జిల్లా అధికారులు, ఉద్యోగులకు ఉచిత ప్రత్యేక యోగా శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి యోగా శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన యోగా శిక్షణా తరగతుల్లో స్వయంగా పాల్గొని మాట్లాడుతూ పూర్వం అందరూ మంచి ఆహారం తీసుకుంటూ ఆరోగ్య నియమాలు పాటించేవారని ఎంతో ఆరోగ్యంగా ఉండే వారన్నారు. 5 శిక్షణా కేంద్రాలు నిర్వహిస్తున్నామని, కలెక్టర్ నేతృత్వంలో 6వ కేంద్రాన్ని జడ్పీ కన్వెన్షన్ హాల్‌లో ప్రారంభిచుకున్నామన్నారు. యోగా గురువు మద్దాల చింతయ్య, శీలం రమేష్ రేఖ జిల్లా అధికారులు, ఉద్యోగులకు ఛాలన క్రియలు, వజ్రాసనం, కపాలభాతి, నాడీ శోదన, ప్రాణాయామం, ద్యానం వంటి యోగా ప్రక్రియలను నేర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కే. చంద్రశేఖరరావు, క్రీడల చీఫ్ కోచ్ ఝాన్సీ లక్ష్మీ, విద్యుత్ శాఖ ఈఈ భాస్కరరావు, సమాచార పౌరసంబంధాల శాఖ డిడి ఎం. వెంకటేశ్వర ప్రసాద్, కలెక్టరేట్ ఏఓ నాంచారయ్య తదితర వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

మహిళల రక్షణ చట్టాలను అమలుచేయాలి

విశాలాంధ్ర-గుడివాడ : రాష్ట్రంలో రెచ్చిపోతున్న మానవ మృగాలతో బలవుతున్న చిన్నారులు, మహిళలకు రక్షణ కల్పించే చట్టాలను అమలుపరచాలి కోరుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో విద్యార్థులతో కలసి పట్టణంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎం.సాయికుమార్, జిల్లా కన్వీనర్ స్వాదిక్‌ల నెతృత్వంలో ర్యాలీ నిర్వహించారు. మంగళవారం స్థానిక ఏలూరురోడ్డులోని వెంకటేశ్వర పంక్షన్‌హాల్ వద్ద నుండి నెహ్రూచౌక్ వరకు విద్యార్థినిలకు, చిన్నారులకు, మహిళాలకు రక్షణ కల్పించాలని కోరుతూ ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు సాయికుమార్, స్వాదిక్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో గత రెండు వారాల నుండి వరుసుగా చిన్నారులపై అత్యాచార్యులు పెరిగిపోవడం సిగ్గుచేటన్నారు. ఎనిమిది నెలల పసికందు నుంచి 80 ఏళ్ల వయసు ఉన్న ముసలి వాళ్ళపై అత్యాచారానికి పాల్పడుతున్న మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పించే మహిళ చట్టాలను అమలుపరచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంగ్లీష్ అంశంపై ఉపాధ్యాయులకు శిక్షణ

విశాలాంధ్ర-కూచిపూడి : మండల పరిషత్ పాఠశాలలో విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులలో

ఇంగ్లీషులో లిటరసీ పెంచడానికి ప్రభుత్వం సూచనలతో విభా ఫౌండేషన్ మంగళవారం ఉపాధ్యాయులకు ఒకేరోజు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ ఫౌండేషన్ కోఆర్డినేటర్లు వసంత్, విజయ్ కుమార్, ఎంఈఓ-2 కే శ్రీలక్ష్మి, సిఆర్పిలు సమర్పణ రావు, ఆంజనేయులు, నాగరాజు, కృష్ణార్జున రావు, హిమజ, శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన కృష్ణా జిల్లా, పెనమలూరు(గ్రామ& మం),డోర్ నెం:8-296రు కాపురస్తురాలు వీరమాచనేని డెర్మిష్ గారి భార్య కిలారు రజిత గారి సూచనల మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి కృష్ణా జిల్లా కంకిపాడు మండలం,ఈడుపుగల్లు గ్రామ కాపురస్తులు వీరమాచనేని డెర్మిష్ గారు, వారి సోదరుడు వీరమాచనేని నాగ రాధాకృష్ణ గారలు కలసి ది.07-01-2021న వ్రాసుకొన్న పార్టిషన్ దస్తావేజు నెం:161/2021 ఎస్.ఆర్.ఓ.కంకిపాడు రీత్యా సదరు డెర్మిష్ గారికి సంక్రమించిన బి- షెడ్యూలు దాఖలా ఆస్తులో 1వ ఐటం ఆస్తిని డెవలప్ మెంట్ చేయుటకు AVENUE REALTY SERVICES LLP, VIJAYAWADA,Rep.by it's Managing Partner Yarlagadda Jaya Prakash గారితో ది.04-04-2022న కంకిపాడు యస్.ఆర్.ఓ.నందు ద.నెం. 2950/2022గా స్థిరాస్తిడెవలప్ మెంట్ అగ్రిమెంట్ కం ఇర్రివోకబుల్ జి.పి.ఎ. రిజిస్టర్ చేసుకొని తదుపరి AMRDA/ APCRDA వారి నుండి అనుమతులు పొందిన పిదప మరలా సదరు దస్తావేజుకు (ద.నెం.2950/2022) ది.02-03-2023న అనుబంధ దస్తావేజు వ్రాసుకొని కంకిపాడు యస్.ఆర్.ఓ.లో ద.నెం.1821/2023రుగా రిజిస్టర్ కాబడిన రీత్యా సంక్రమించిన ప్లాట్లలో నెం8రు ప్లాటులో చ.గ. 336.25లు నా క్లయింటు పేరుతో దఖలు దస్తావేజు వ్రాయించి రిజిస్టరు చేయబోవుచున్నారు. అంతేకాక సదరు ఆస్తికి చెందిన లింకు దస్తావేజులలో ద.నెం.1883/1958 మరియు ద.నెం.217/1978 గల దస్తావేజులు పొయినవని ది.19-03-2022న విజయవాడ సిటీ పోలీసు వారి వద్ద నుండి MLD 0122001569 30రు నాన్‌ట్రేసబుల్ సర్టిఫికేట్ పొందినారని కూడా తెలిపియున్నారు.కావున దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై గాని,పొయిన దస్తావేజులుపై గాని ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరములు, ఆక్షేపణలు, కోర్టు జప్తులు, ఇతర క్లెయిములు వగైరా ఉన్న యెడల ఈ ప్రకటన తేదీ నుండి 7రోజుల లోగా నాకు గాని, నా క్లయింటుకు గాని వ్రాతపూర్వకమైన ఆధారములతో తెలియజేయగలరు.గడువులోగా షెడ్యూలు ఆస్తిపై ఎటువంటి క్లెయిములు రాని యెడల నిష్పేచి ఆస్తిగా భావించి నా క్లయింటు పేరుతో సక్రమమైన రిజిస్టరు దఖలు దస్తావేజు పొంది ,Godrej Finance Limited, vijayawada branch వారి వద్ద నుండి ఋణం పొందుదురు అని, తదుపరి వచ్చు ఎట్టి క్లెయిములు షెడ్యూలు ఆస్తిని గాని, నా క్లయింటు హక్కులను గాని బైండ్ చేయజాలవు.

షెడ్యూలు:కృష్ణా డి.,కంకిపాడు సబ్.రి. వారి యిలాకా, పెనమలూరు (మం), ఈడుపుగల్లు గ్రామ రీ. సర్వేనెం. 24 రులో యు 4-24.1/4ట్లుకు రెవిన్యూ రికార్డు దాఖలా యు. 4.30ట్ల భూమిని కలిపి ప్లాట్లుగా విభజించి అభివృద్ధి చేయుటకు గాను APCRDA వారిచే File.No:1168/0057/LP/KNKPDU / 2022రు గా ది.23.02.20232 L.P.No: 58/2022/1168/ APCRDA/DPMSరుగా అప్రూవల్ కాబడిన లే-అవుట్ ప్లాన్ ప్రకారం SERENE LIFE "అను పేరు గల వెంచర్ నందలి ప్లాట్ నెం.8రు దాఖలా చ.గ.336.25లు ఖాళీ నివేశన స్థలము నకు హద్దులు:తూర్పు:ఓపెన్‌స్పేస్,అ48.11లు,దక్షిణం: యలమంచిలి రామయ్య వగైరాల ఆస్తి, అ.62.6లు, పడమర: అ.40లు వెడల్పు గల రోడ్డు,అ48.11లు,ఉత్తరం:ప్లాటు నెం.9రు దాఖలా ఆస్తి,అ62.6లు.

సాంబేలు ఆంజనేయ ప్రసాద్, అడ్వకేట్
AP LAW FIRM, డోర్.నెం.54-15-13, మధు టవర్స్, ఫ్లాట్ నెం. ఎఫ్.ఎఫ్.2, భారతీ నగర్, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, ఐ.సి.ఐ.సి.ఐ బ్యాంక్ ప్రక్కన, విజయవాడ-8. సెల్: 9949533987
విజయవాడ. తేది: 23-07-2024

ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం



విశాలాంధ్ర-కూచిపూడి : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్దేంద్ర యోగి కూచిపూడి కళా పీఠం నాట్యంలో ప్రాక్టికల్ పరీక్షలు మంగళవారం నిర్వహించారు. సాత్వి కాభినయం ప్రాక్టికల్ పరీక్షకు అధికారిగా భాగవతుల శ్రీనివాస్ (విజయవాడ) వ్యవహరించారు. అలాగేమధ్యాహ్నం నిర్వహించిన యక్షగాన డిప్లమో ప్రాక్టికల్ పరీక్షకు విశ్రాంత అధ్యాపకులు, కళా రత్న డాక్టర్ వేదాంతం రాధేశ్యాం(కూచిపూడి) పరీక్షాధికారిగాగా వ్యవహరించారు. ముఖ్య పర్యవేక్షణ అధికారిగా అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చింతారవి బాలకృష్ణ కొనసాగారు. నట్టువాంగంపై అసిస్టెంట్ ప్రొఫెసర్. డాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు, మృదంగంపై టీచింగ్ అసిస్టెంట్ పసుమర్తి హరనాథ శాస్త్రి, గాత్రంపై టీచింగ్ డాక్టర్ వేదాంతం వెంకట దుర్గా భవాని సహకరించారు.

ఎంపీడీఓ మిస్సింగ్ విషాదాంతం

ఏలూరు కాల్వలో మృతదేహం లభ్యం : ఎస్పీ గంగాధర రావు

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న మండవ వెంకట రమణ అదృశ్యకేసు విషాదంగా ముగిసింది. 8 రోజుల గాలింపు ప్రయత్నాలు అనంతరం మంగళవారం విజయవాడ మధురా నగర్ వద్ద ఏలూరు కాల్వలో మధురానగర్ రైల్వేబ్రిడ్జికి 300 మీటర్ల దూరంలో ఆయన మృతదేహాన్ని వెలికితీసారు. స్థానిక పోలీసు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ఎంపీడీఓ మిస్సింగ్, సెర్చ్ ఆపరేషన్, ఆత్మహత్య ప్రయత్నం, ఆత్మహత్యకు దారితీసిన కారణాలను ఎస్పీ గంగాదరరావు తెలిపారు. నర్సాపురం ఎంపీడీఓగా పనిచేస్తున్న వెంకట రమణ కానూరు మండలం మహదేవపురంలో నివాసం ఉంటున్నారు. ఈ నెల 15వ తేదీ ఉదయం 11 గంటల ప్రాంతంలో తనకు మచిలీపట్నంలో ముఖ్యమైన పని ఉందని, రావడానికి ఆలస్యం కావచ్చని భార్యకు చెప్పి ఎపి.39 డికె 2218 నెంబరు స్కూటీ మీద ఇంటి నుంచి బయలుదేరాడు. మచిలీపట్నం రైల్వేస్టేషన్ నుండి విజయవాడకు టికెట్‌కొని ఎక్కాడు. మధురానగర్ వద్ద రైలు దిగి, 15వ తేదీ అర్ధరాత్రి చిన్నకుమారుడు మహిదర్‌తో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు వాట్సాప్ ద్వారా తనకు ఉద్యోగపరమైన ఇబ్బందులు ఉన్నాయని, ఇతర సమస్యలు ఉన్నాయని లెటర్ పెట్టాడు. మహిదర్ తెల్లవారుఝామున 3 గంటల సమయంలో పెనమలూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. మచిలీపట్నం రైల్వే స్టేషన్‌కి వచ్చిన బృందం సీసీ కెమేరాల ద్వారా వెంకటరమణను గుర్తించారు. అలాగే ప్రతి రైల్వే స్టేషన్‌లో క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ సెర్చ్ ఆపరేషన్ కొనసాగించారు. ప్రాథమిక దర్యాప్తు ప్రకారం ఎంపిడిఓ మాధవాయిపాలెం పెర్రీ విషయంలో రూ.55 లక్షలు బకాయిల విషయంలో తీవ్ర ఒత్తిడికి గురి అవుతున్నట్లు తెలిసింది. ఆయనకు కొన్ని ఫోన్ నెంబర్స్ నుంచి కాల్స్ వచ్చినట్లు దానితో తీవ్ర ఒత్తిడికి గరై కొంత డబ్బును కూడా ఆ కాలర్స్‌కి ఇచ్చి బ్యాంకు అకౌంట్‌లో జమ చేసినట్లు తెలిసింది. వీటిమీద పూర్తిస్థాయి దర్యాప్తు జరుగుతున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసు గాలింపు చర్యలకు కృష్ణాజిల్లా ఎస్పీ పర్యవేక్షణలో 4 డిఎస్పీలు, 4 సిఐలు, 15 మంది ఎస్ఐలు, 150 మంది సిబ్బంది పాల్గొన్నారు. ఫోన్ సిగ్నల్ లాస్ట్ అడ్రస్ ఎక్కడైతే ముగిసిందో దాని ఆధారంగా ఏలూరు కెనాల్‌కు అనుసందానం ఉన్న అన్ని వాగులు, అప్రోచ్ రోడ్స్‌లోని సీసీ కెమేరాలు అన్నింటిని క్షుణ్ణంగా పరిసీలిస్తూ, స్థానిక ప్రజల వద్ద నుండి సమాచారం సేకరించారు. ఇన్ని ప్రత్యేక బృందాలు కలిసి గాలింపు చర్యలు చేపట్టారు. బెదిరింపుల ప్రభావంతో ఏదైనా దూరంగా వెళ్లి ఉండవచ్చునే కోణంలో, భయంతో ఆత్మహత్య చేసుకోవచ్చనే కోణంలో పూర్తిస్థాయి విచారణ కొనసాగింది. అందులో బాగంగా మంగళవారం ఏలూరు కెనాల్‌లో ఎన్‌డిఆర్ఎఫ్ మరియు ఎస్‌డిఆర్ఎఫ్ స్పెషల్ పార్టీ బృందాలు వెతుకులాట ప్రారంభించారు. ఈ క్రమంలో ఏలూరు కాలువలో నీటి ప్రవాహం అధికంగా ఉండడంతో గాలింపు ఆలస్యం అవుతుందనే ఆలోచనతో నీటి ప్రవాహాన్ని కట్టడిచేసి గాలింపు చేపట్టగా మదురానగర్ వద్ద ఆయన మృత దేహం చెట్టుకొమ్మకు చిక్కుకొని ఉండడాన్ని గుర్తించి వెలికితీసారు. ఆయన వంటిపై ఉన్న దుస్తులు, ఫోను, వాలెట్ వాటి ఆధారంగా ఆ మృతదేహం ఎంపిడిఓదిగా గుర్తించారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అందజేసి, దర్యాప్తు చేస్తున్నారని ఎస్పీ తెలిపారు.

దోమల నివారణకు చర్యలు

విశాలాంధ్ర-వీరులపాడు: దోమలు లేకుండా ఉండేందుకు మంగళవారం జుజ్జూరు గ్రామ పంచాయితీ సెక్రటరీ సుబ్రమణ్యం, సర్పంచ్ రమావత్ కోటి ఆద్వర్యంలో ఫాగ్ మిషన్ సహాయంతో గ్రామ వీధుల్లో, మురికి ప్రదేశాలలో పొగ గుప్పించారు.

CHANGE OF NAME

I, **PONUGOTI BHAVANI** (Old Name), **W/o. PONUGOTI RAVINDER**, resident at Flat No.306, Sri Lakshmi Sri Harivillu, Medasani Venkaiah Street, Tadigadapa, Krishna District, A.P. I have Changed my name as **NAGINENI BHAVANI** (New Name), **W/o. PONUGOTI RAVINDER** Henceafter my name is Known as **NAGINENI BHAVANI** (New Name), **W/o. PONUGOTI RAVINDER** for all purposes.

మహారాజశ్రీ నాల్గవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి : విజయవాడ

O.S. 283/2023

షేక్ మాబూ సుభాని, తండ్రి షేక్ గౌస్, ముస్లిం, వయస్సు 34 సం॥లు, ఇంటి అడ్రస్ లైన్-3, ఎస్.ఎస్.పి. కాలని, సూర్యారావుపేట, విజయవాడ -- వాది

మరియు

షేక్ రెహమతున్నీసా అలియాస్ జరీన, భర్త షేక్ మాబూ సుభాని, తండ్రి దాదావలి ముస్లిం, వయస్సు 33 సం॥లు, ఇంటి నెం. 14-46, రవీంద్రభారతి స్కూల్ ప్రక్కన, ఉపాధ్యాయనగర్, గన్నవరం - ప్రతివాది

ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా మహారాజశ్రీ నాల్గవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి విజయవాడ కోర్టు వారు పైన తెలుపబడిన దావా నందు ప్రతివాది అయిన షేక్ రెహమతున్నీసా అలియాస్ జరీన అను వారు కోర్టు వారు ఎన్నిసార్లు నోటీసులు పంపించిన వాటిని వివిధ కారణాల ద్వారా తీసుకొనకపోవటంవలన శ్రీయుత కోర్టువారు ఈ పేపరు ప్రకటనకు ఆదేశించి ఉన్నారు. కావున పై దావానందు ప్రతివాది అయిన షేక్ రెహమతున్నీసా అలియాస్ జరీన వాయిదా నాటికి కోర్టుకు హాజరు కావలసి ఉన్నది. లేనియెడల సదరు ప్రతివాదికి వ్యతిరేకముగా కేసును నిర్ణయించెదరు అని ఈ ప్రకటన ద్వారా తెలియపరచడమైనది.

వాయిదా తేది : 12-08-2024
ఉదయం 10.30 గం॥లకు

ఇట్లు
కిరణ్‌బాబు తగరం, న్యాయవాది
B.Com, LL.B., LL.M. (Constitution)
#GF2, శ్రీ అపార్ట్‌మెంట్స్, ఎల్.ఐ.సి. కాలనీ, ఐటిఐ కాలేజీ ఎదురు, విజయవాడ
సెల్ : 6300114939

యువకుడి అనుమానాస్పద మృతి?

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం అయ్యంకి గ్రామానికి చెందిన యువకుడు అయ్యంకి కారకంపాడు రహదారిలో చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన మంగళవారం ఉదయం వెలుగు చూసింది. ఆ గ్రామానికి చెందిన రాజులపాటి రామకృష్ణ (32) అనుమానాస్పద పరిస్థితులలో మృతి చెందిన సంఘటన తెలుసుకున్న పోలీసులు విచారణ నిర్వహించి అనుమానాస్పద పరిస్థితి మృతిగా నమోదు చేశారు. అయితే మృతుని కుటుంబ సభ్యులు మాత్రం దీనిని హత్యగా ఆరోపిస్తున్నారు. ఆ వ్యక్తి యువకుడిని హత్య చేసి పూరి చేసుకున్నట్లుగా చిత్రీకరించి నట్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మచిలీపట్నంప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

డ్రైనేజి, పారిశుద్ధ్య పనులపై దృష్టి పెట్టాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : అవనిగడ్డ పరిధిలోని పారిశుద్ధ్య, డ్రైనేజి పనులపై దృష్టి పెట్టాలని స్థానిక కాంగ్రెస్ పార్టీ నేత ఆది రాంమోహన్‌రావు కోరుతూ పంచాయితీ కార్యదర్శి తోట శ్రీనివాసరావుకు పంచాయితీ కార్యాలయంలో మంగళవారం వినతి పత్రం సమర్పిం చారు. క్యాలెండర్లు, కాలాలు మారుతున్నాయి కానీ అభివృద్ధి పేరుతో ప్రగల్భాలు వల్లించిన పాలకులు మారుతున్నారు కానీ పారిశుద్ధ్యం మాత్రం కిలో మీటర్ల వ్యవధిలో పడక వేయడంతో ప్రజలు అనారోగ్య పాలవ్వడం అవనిగడ్డ పంచాయితీ పరిధిలో షరా మాములుగా మారింది. సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు పంచాయితీ తీసుకున్న చర్యలు శూన్యం. ప్రశ్నించే గొంతుకులు మూగబోయినట్లుగా పారిశుద్ధ్యంపై ప్రశ్నించే వారే కరువవ్వడంతో డ్రైనేజి పూడికతీత పనులు విస్మరించడం. వివిధ సీజనల్ వ్యాధులు సంభవించకుండా ముందస్తుగా పాటించాల్సిన శానిటేషన్, బ్లీచింగ్ తదితర పారిశుద్ధ్య పనులు చేపట్టడంలో అవనిగడ్డ పంచాయితీ నిర్వాహకులు విస్మరించడంతో పంచాయితీ పరిధిలోని పలు వార్డులోని ప్రజలు మరింత అనారోగ్యం పాలయ్యే ప్రమాదం లేకపోలేదని నిరంతరం కురుస్తున్న వర్షాలను దృష్టిలో పెట్టుకుని ప్రజలు అనారోగ్యానికి గురి కాకుండా తగు చర్యలు తీసుకోవాలని అర్జీలో ఆది రాంమోహన్‌రావు తెలిపారు.

'శిక్షాసప్తాహ్' ప్రారంభం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం లోని పాఠశాలల్లో వారం రోజులు జరిగే శిక్షా సప్తాహ్ కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి-1 ఎస్ శివశంకర్ మండలంలోని కోసూరు లోని మండల పరిషత్ (ఏ ఏ) పాఠశాలలో హెచ్‌ఎం సిహెచ్ అనురూప ఆధ్వర్యంలో 44 మంది విద్యార్థులతో నిర్వహించిన కార్యక్రమాలను పరిశీలించారు. భాష పై పట్టు సాధించేందుకు పునాది అభ్యాసనం కార్యక్రమాన్ని చేపట్టాలని విద్యాశాఖ సూచించడంతో సంఖ్యాశాస్త్రం నైపుణ్యాలను పరిశీలించారు. దీనితోపాటుబోధన సామాగ్రి ప్రదర్శన సైతం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు సంవత్సరాల క్రితం ప్రవేశపెట్టిన జాతీయ విద్యా విధానం.2020 పురస్కరించుకుని నాలుగవ వార్షికోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాల నిర్వహిస్తున్నట్లు విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో పాటు సిఆర్పిలు తాతా సమర్పణ రావు, చీలి నాగరాజు, కంచర్ల ఆంజనేయులు, సిహెచ్ నాగ హిమజ, పంది కృష్ణార్జున రావు, చలమలశెట్టిశ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రేపు సీపీఐ జిల్లా విస్తృత కౌన్సిల్

విశాలాంధ్ర-విజయవాడ: సీపీఐ ఎన్టీఆర్ జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశం ఈ నెల 25వ తేది జరుగుతుందని పార్టీ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక దాసరి భవన్‌లో గురువారం ఉదయం 10 గంటలకు ఈ సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ వర్క్‌షాపుకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జల్లి విల్సన్, అక్కినేని వనజ, కార్యవర్గ సభ్యులు పి.దుర్గాభవానీ, సిహెచ్ కోటేశ్వరరావు, ఇతర రాష్ట్ర నాయకులు ముఖ్యఅతిథులుగా హాజరవుతారని చెప్పారు. ప్రాధాన్యత గల ఈ వర్క్‌షాపుకు గ్రామ శాఖా కార్యదర్శులు, పట్టణ , నగర, వార్డులు, డివిజన్ శాఖా కార్యదర్శులు, మండల కార్యదర్శులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు, ప్రజాసంఘాల బాధ్యులు సకాలంలో హాజరై భవిష్యత్ కార్యకలాపాల రూపకల్పనలో భాగస్వాములు అయ్యేందుకు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

విశాలాంధ్ర-తిరువూరు: పట్టణంలో వర్షా కాలంలో సాధారణంగా బాక్టీరియా, వైరస్ తదితర సూక్ష్మ జీవుల వల్ల టైఫాయిడ్, డెంగీ వంటి వివిధ రకాల జ్వరాలు వస్తాయని, పరిశుభ్రమైన నీరు మరియు ఆహారం తీసుకోవడం వల్ల చాలా రకాల సీజనల్ వ్యాధులను నియంత్రణ చేయవచ్చని శ్రీ రామకృష్ణ పిల్లల ఆసుపత్రి నిర్వాహకులు డా.ఎన్. వివేకానంద తెలిపారు.సోమవారం రాత్రి సీజనల్ వ్యాధుల నియంత్రణపై పిల్లల ఆసుపత్రి సౌజన్యంతో జన విజ్ఞాన వేదిక రూపొందించిన కర పత్రాలను ఆయన తన కార్యాలయంలో ఆవిష్కరించి మాట్లాడారు. దోమలు, ఈగల వల్ల కూడా పలు రకాల అనారోగ్య సమస్యలు వస్తాయి కాబట్టి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ సీజనల్ వ్యాధులపై అవగాహన పెంచుకుని అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. గంగాధర్, నాయకులు ఎం. హరికృష్ణ, యం. రాం ప్రదీప్, ఎం. సుధాకర్, డి. సుదర్శన్ కె. పాపారావు, పి. శీనయ్య,జి. సురేంద్ర నాథ్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

పడకేసిన పారిశుధ్యం

42వ డివిజన్‌లో సైడు కాలువల్లో చెత్త, వ్యర్థాలు

-చెత్త, చెదారం, వ్యర్థాలతో కంపు కొడుతున్న వీధులు
-పట్టించుకోని శానిటేషన్ అధికారులు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : విజయవాడ భవానీపురంలో పారిశుధ్య నిర్వాహణ పడకేసింది. ఏ రోడ్డులో చూసినా పేరుకుపోయిన చెత్త కుప్పలు, వ్యర్థాలతో కంపు కొడుతున్నాయి. స్థానికులు సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిదులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవటంతో సమస్య పరిష్కారం కాక బయటకు వచ్చేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానికంగా శానిటేషన్ సెక్రటరీలు, మేస్త్రీలు, డివిజన్‌లో ఇనస్పెక్టర్లు, ఆపైన హెల్త్ ఆఫీసర్లు, చీఫ్ మెడికల్ ఆఫీసర్లు ఇంత మంది ఉన్నా ఏ ఒక్కరూ అటువైపు తొంగి చూడకపోవటంతో రోజులు తరబడి సమస్య పరిష్కారం కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 42వ డివిజనన్ పోలీసు కాలనీ, అదే ప్రాంతంలోని ప్రగతి నగర్ తదితర ప్రాంతాల్లో చెత్త కుప్పలు, సైడ్ డ్రెయిన్లలో పేరుకుపోయిన సిల్టు, వ్యర్థాలతో మురుగు నీరు ముందుకు కదలటంలేదు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా సైడు కాలువల ద్వారా ప్రవహించాల్సిన మురుగునీరు కాలువల్లో అడ్డు పడిన వ్యర్థాలు తొలిగించకపోవటంతో రోడ్లపై ప్రవహిస్తున్నా ఏ ఒక్కరూ చర్యలు తీసుకోవటంలేదని, దీంతో స్థానికులు బయటకు రావాలంటే నరకం చూస్తున్నట్లు చెబుతున్నారు. నగర పాలక సంస్థలో కొన్ని రోజులు క్రితం కమిషనర్ బదిలీ కావటంతో శానిటేషన్ విభాగంలో హెల్త్ ఆఫీసర్లు, ఆపై అధికారులు ఇళ్ళు, కార్యాలయాల నుంచి భయటకు రాకపోవటంతో పట్టించుకునే నాదుడులేక భవానీపురం 40, 41, 42, 43 డివిజన్లలో మునుపెన్నడూ లేనివిదంగా శానిటేషన్ మరింత దారుణంగా తయారైందని స్థానికులు విమర్శిస్తున్నారు. ఫలితంగా ఆయా డివిజన్లలో దోమలు పెరిగి అంటు రోగాలు ప్రభలు తాయేమోనని స్థానికులు తీవ్ర ఇందోళన వ్యక్తం చేస్తున్నారు. 43వ డివిజన్ వీఎంసీ కళ్యాణ మండపం, చర్చి సెంటర్, అదే ప్రాంతంలోని ఏటీఎం సెంటర్ తదితర ప్రాంతాల్లో శానిటేషన్ అధ్వాన్నంగా తయారైందని స్థానికులు చెబుతున్నారు. వీఎంసీ కళ్యాణ మండపం వద్ద ఉన్న వీఎంసీ కాళీ స్థలంలో చెట్ల కొమ్మలు రోజులు తరపడి పేరుకుపోయి పురుగుపుట్ర చేరి నివాసాల్లోకి వస్తున్నాయని స్థానికులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

పట్టించుకోని ఉన్నతాధికారులు

భవానీపురంలోని 40, 41, 42, 43 డివిజన్లలో పలు ప్రాంతాల్లో శానిటేషన్ అస్తవ్యస్తంగా తయారు కావటానికి నగర పాలక సంస్థ శానిటేషన్ ఉన్నతాధికారులే కారణమని స్థానికులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఏసీ గదులు, కార్లు దిగకపోవటంతో నగరంలో శానిటేషన్ దారుణంగా ఉందని ఈనెల 10వ తేదీన జరిగిన కౌన్సిల్ సమావేశంలో తీవ్ర విమర్శలు వచ్చినా ఎలాంటి మార్పు కనిపించకపోవటం విశేషం. డివిజన్ స్థాయిలో ఉండే శానిటేషన్ సెక్రటరీలు, ఇన్‌స్పెక్టర్లు, శానిటేషన్ సూపర్‌వైజర్లు ఆపైనున్న హెల్త్ ఆఫీసర్లు డివిజన్లలో జరుగుతున్న శానిటేషన్‌ను పట్టించుకోవటం లేదని, డివిజన్లలో అనధికారిక మేస్త్రీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ పారిశుధ్య నిర్వాహణను సక్రమంగా జరగనివ్వటంలేదనే అభిప్రాయాన్ని స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. తోటి కార్మికులతో కలిసి పని చేయాల్సిన అనధికారిక మేస్త్రీలు పని చేయకుండా సహ కార్మికులపై పెత్తనం చేయటంతో అంకిత భావం కలిగిన పారిశుధ్య కార్మికుల్లో అనైక్యత ఏర్పడి పని గాడి తప్పుతున్నట్లు పలువురు పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు. స్థానిక శానిటేషన్ సెక్రటరీలు కొందరు అసలు డ్యూటీలకు రాకుండా వారి డ్యూటీనీ కూడా అనధికారిక మేస్త్రీలే నిర్వహించటం విశేషం. ఇవన్నీ తెలిసిన స్థానిక ఇనస్పెక్టర్, ఎస్ఎస్, హెల్త్ ఆఫీసర్లు పట్టించుకోకపోవటంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

43వ డివిజన్‌లో పేరుకుపోయిన చెత్త కుప్పలు

స్వచ్ఛ సర్వేక్షణ్, ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం

భవానీపురంలో పారిశుధ్య నిర్వాహణ అస్తవ్యస్థంగా తయారు కావటం వల్ల రాష్ట్ర, జాతీయ స్థాయిలో విజయవాడ ఖ్యాతిని ఇనుమడింపజేసే స్వచ్ఛ సర్వేక్షణ్‌లో గతంలో ఉన్న ర్యాంకులు పతనం కావటంతో పాటు స్థానిక ప్రజా రోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోందని పలువురు పర్యావరణ, ఆరోగ్య నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు కట్టే పన్నులతో నెలనెలా వేలకు వేలు జీతాలు తీసుకుంటూ సక్రమంగా విధులు నిర్వర్తించని వారిపై అధికారంలోకి వచ్చిన నూతన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. కార్పొరేషన్ ఉన్నతాధికారులు ఇప్పటికైనా శానిటేషన్ విధానాన్ని గాడిలో పెట్టి నగర ఖ్యాతిని పెంచటంతో పాటు ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలని స్థానికులు కోరుతున్నారు. పాలకులు ఇప్పటికైనా కళ్లు తెరుస్తారో లేదో వేచి చూడాలి.

జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి

ఎన్టీఆర్ జిల్లా నూతన జేసీ డా.నిధిమీనా

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా రావటం చాలా ఆనందంగా ఉందని, జిల్లా సమగ్రాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎన్టీఆర్ జిల్లా నూతన జేసీ డా.నిధిమీనా అన్నారు. స్థానిక జేసీ క్యాంపు కార్యాలయంలో నూతన జేసీగా డా.నిధిమీనా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో కీలకమైన ఎన్టీఆర్ జిల్లాలో జిల్లా కలెక్టర్ నేతృత్వంలో జిల్లా యంత్రాంగంతో పటిష్ట సమన్వయంతో పనిచేసి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో జిల్లాను ముందు వరుసలో ఉంచేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. 2019 బ్యాచ్‌కు చెందిన నిధిమీనా గతంలో తెనాలి సబ్ కలెక్టర్‌గా, మిడ్ డే మీల్స్, స్కూల్ శానిటేషన్ డైరెక్టర్‌గా, వయోజన విద్య డైరెక్టర్‌గా పని చేశారు. నూతనంగా బాద్యతలు చేపట్టిన జేసీ నిదిమీనాకు డీఆర్‌వో శ్రీనివాసరావు, ఆర్డీవో భవానీ శంకర్; జిల్లా పౌరసరఫరాల డీఎం వెంకటేశ్వర్లుత, డీఎస్‌వో మోహన్‌బాబు, కలెక్టరేట్ ఏవో నాగలక్ష్మి, డీఐపీఆర్‌వో నరేంద్రనాథ్, డీపీఆర్‌వో ఎస్‌వీ.మోహనరావు, అడిషనల్ పీఆర్‌వో కే.రవి, ఏవీ సూపర్‌వైజర్ వీవీ.ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా.జీ.సృజనను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆమె కలెక్టరేట్‌లోని వివిధ విభాగాలను పరిశీలించారు.

మత్స్యకార కమిషనర్ నియామకం హర్షం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్ర ప్రభుత్వం సాంప్రదాయ మత్స్యకార (అగ్నికుల క్షత్రియ) కులానికి చెందిన తమ్ము డోలా శంకర్ ను మత్స్యశాఖ కమీషనర్‌గా నియమించడంపట్ల తెలుగు రాష్ట్రాలలో ఉన్న మత్స్యకారులు, మత్సకార కుల సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయని, ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాము అని ఏపి ఫిషర్‌మెన్ జెఎసి ఛైర్మన్, హైకోర్టు న్యాయవాది సైకం రాజశేఖర్ తెలిపారు. మంగళవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అతి సామాన్య కుటుంబ నేపథ్యం నుండి వచ్చిన డోలా శంకర్‌కు మత్స్యకారులు సమస్యలపై పూర్తిగా అవగాహన ఉందన్నారు.మచిలీపట్నంలోని బందరుకోటలో మత్స్యకారులు ఎంతటి దుర్భర పరిస్థితుల్లో జీవిస్తున్నారు అనేది ఆయన చిన్నతనంలోనే చూశారు.విద్య ద్వారా తన జాతిని చైతన్యపరచి, మత్స్యకారుల సంక్షేమం కొరకు పనిచేయాలనే ఆలోచనలు కలిగి సివిల్ సర్వీస్‌లో ఉత్తీర్ణత సాధించి "ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీస్ సర్వీసెస్ (ఐ.ఓ.ఎఫ్.ఎస్)" ఆధికారిగ పలు విభాగాల్లో సమర్ధవంతంగా తన విధులను నిర్వర్తించారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బి.గణేష్, అవనిగడ్డ నాగమ్మ, నడకుదిటి కాళి,గాడి రామారావు,శి వ,కె.వనవెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆదార్ క్యాంపు పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : పట్టణ పరిదిలో గల కాకాని నగర్ మరియు రంగస్వామి బజారు వార్డు సచివాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ క్యాంపులను మునిసిపల్ కమీషనర్ మల్లేశ్వరరావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదరు ఆదార్ క్యాంపుల నందు ఆదార్ కార్డులు క్రొత్తగా నమోదు, అడ్రస్ మార్పులు కొరకు మరియు తప్పులను సరిచేయుట జరిగినదని తెలిపారు. సదరు క్యాంపులు పట్టణము నందు ఈ నెల 27వ తేది వరకు ఉంటాయని తెలిపారు.24వ తేది బుధవారం సీతారాంపురం(పాత మునిసిపల్ ఆఫీసు భవనము), పాతగడ్డ స్ట్రీట్ మరియు మీసేవ బిల్డింగ్ వార్డు సచివాలయం నందు ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించబడునని కావున వార్డు ప్రజలు ఈ అవకాశం వినియోగించుకోవాలని కోరారు. అదేవిధంగా అన్న కాంటీన్ పనులను కూడా పరిశీలించారు. సదరు డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, అసిస్టెంట్ ఇంజినీర్ వారికి మరియు కాంట్రాక్టరుకు ప్రభుత్వం వారు సూచించిన నాణ్యతా ప్రమాణాలు లోబడి ప్రభుత్వం వారు నిర్దేశించిన డిజైన్ ప్రకారం వచ్చే నెల 10వ తేదీలోపు పనిని పూర్తి చేయవలసినదిగా ఆదేశించారు.

వాగ్దేవి కళాశాలలో అడ్వాన్స్ డిగ్రీ కోర్సులు

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : స్థానిక వాగ్దేవి మహిళా డిగ్రీ కళాశాలలో నూతన అడ్వాన్స్ డిగ్రీ కోర్సులను ప్రారంభించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ బి.సురేష్ ఒక ప్రకటన లో తెలిపారు. అన్ని రంగాల్లో ప్రాముఖ్యత సంతరించుకున్న బిఎస్సి ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ కోర్సును మరియు కార్పొరేట్ రంగాల్లో అత్యధిక ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలిగిన బిఎస్సి ఫుడ్ టెక్నాలజీ, బీఎస్సీ నర్సింగ్, బిఎస్సి మైక్రో బయాలజీ కోర్సులను నూతనంగా ప్రారంభించినట్టు వివరించారు. మహిళా విద్యార్థులకు ప్రత్యేకంగా విజయవాడ గుంటూరు వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పని లేకుండా జగ్గయ్యపేట లోనే ప్రభుత్వం అందించే ఫీజు రియంబర్స్మెంట్ తో 100% ఉద్యోగ అవకాశాలు గల నూతన డిగ్రీ కోర్సులను అందిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ బి.సరిత వివరించారు.

ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడండి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : వర్షాలు, పారిశుధ్యం వల్ల నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ డాక్టర్ ఏ.మహేష్ సంబందిత అధికారులను ఆదేశించారు. కమిషనర్ నగర పర్యటనలో భాగంగా మంగళవారం లయోలా కాలేజీ రోడ్, ఎన్టీఆర్ కాలనీ రోడ్, భాను నగర్, కేదరాశ్వర్ పేట ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్యం, డ్రెయిన్ల క్లీనింగ్ పరిశీలించారు. తొలత 4వ డివిజన్ లయోలా కాలేజ్ రోడ్డు మేజర్ డ్రెయిన్లలో, సైడ్ డ్రెయిన్లలో తీసిన సిల్ట్‌ను తక్షణమే తొలిగించాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం ఎన్టీఆర్ కాలనీ రోడ్డులో పర్యటించిన సందర్భంలో అక్కడ రోడ్లపై నిలిచిన వాహనాలను గమనించి రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించేలా వాహనాలు ఉంచకుండా పార్కింగ్ ప్రదేశాల్లోనే వాహనాలు పార్క్ చేసేలా చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. సెయింట్ జోన్స్ స్కూల్ ఎన్టీఆర్ కాలనీ దగ్గర అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పైప్ లీక్ కాకుండా తక్షణం చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ సిబ్బందికి ఆదేశించారు. తదుపరి 28వ డివిజన్ భాను నగర్‌లోని జీవీఎస్ శాస్త్రి పార్క్ పరిశీలించి అక్కడ ఎండిపోయిన చెట్టును వెంటనే తొలిగించాలని హార్టికల్చర్‌కి డిప్యూటీ డైరెక్టర్ ఆదేశించారు. అదే ప్రాంతంలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలిగించి పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలని శానిటరీ అధికారులను ఆదేశించారు. అనంతరం 34 డివిజన్ ఫ్రూట్ మార్కెట్ కేదారేశ్వరపేట పర్యటించి పబ్లిక్ టాయిలెట్స్, డ్రెయిన్లు, శానిటేషన్ మెరుగుపర్చి అక్కడున్న ప్రజలకు ఎంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటరీ అధికారులు పాల్గొన్నారు.

ఎన్‌టీటీపీసీ కాల్వలో పడి మృతి చెందిన బాలుడి కుటుంబానికి రూ.5లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

విశాలాంధ్ర-విజయవాడ: ఇబ్రహీంపట్నంలోని నార్ల తాతారావు థర్మల్ విద్యుత్ పరిశ్రమకు చెందిన కాలుషిత నీరు ప్రవహించే కాల్వలో మంగళవారం ప్రమాదవశాత్తు పడి మృతి చెందిన రెండేళ్ల బాలుడు సిద్ధార్థ నాయక్ కుటుంబానికి ప్రభుత్వం రూ.5లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాని సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ డిమాండ్ చేశారు. కొండపల్లి ఖిల్లా వైపు దాదాపు ఒకటిన్నర కిలో మీటరు ప్రవహించే కాల్వలో పడి బాలుడు మరణించినట్లు తెలిపారు. ఈ కాల్వకు కనీస భద్రతా ఏర్పాట్లు చేయకపోవటంతో అ దారుణం జరిగిందన్నారు. నివాస ప్రాంతం గుండా వెళుతున్న కాల్వకు కనీసం ఫెన్సింగ్, మెష్ వంటివి ఏర్పాటు చేయాలనే స్పృహ లేకుండా పోయిందన్నారు. వరుస ప్రమాదాలతో మనుష్యుల ప్రాణాలు పోతున్నా రాష్ట్ర ప్రభుత్వం, పరిశ్రమల శాఖ స్పందించకుండా మొద్దు నిద్ర పోతుందని విమర్శించారు. చనిపోయిన బాలుడు కుటుంబానికి 2.5లక్షల రూపాయాలు నష్ట పరిహారం ఇస్తామని బేరాలాడుతూ ప్రాణాలను నడిబజారులో వేలం వేసే దుస్థితి వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, కంపెనీ యాజమాన్యం తక్షణం సిద్ధార్థ నాయక్ కుటుంబానికి రూ.5లక్షలు నష్ట పరిహారం ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని శంకర్ డిమాండ్ చేశారు.

విద్యార్థులకు ఆధార్ డ్రైవ్

విశాలాంధ్ర-వీరులపాడు: మండలంలోని జుజ్జూరు గ్రామంలో ఆధార్ డ్రైవ్ కార్యక్రమాన్ని జుజ్జూరు గ్రామ జిల్లా ఉన్నత పాఠశాలలో బయోమెట్రిక్, ఐరిస్ నమోదు చేయించుకోని విద్యార్థిని, విద్యార్థులకు నమోదు చేయించారు. జూలై 23 నుండి 27 వరకు ఈ కార్యక్రమం పొన్నవరం,తాటిగుమ్మి, అల్లూరు గ్రామాలలో నిర్వహిస్తున్నట్లు జుజ్జూరు-2 సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ రవి తెలిపారు. బయోమెట్రిక్ నమోదు చేయించుకోని విద్యార్థులకు ఈ అవకాశం వినియోగించుకోవాలని డిజిటల్ అసిస్టెంట్ తెలిపారు.

కాలుష్య రహిత నగరానికి మరో అడుగు వేసిన వీఎంసీ

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, విజయవాడ నగరపాలక సంస్థ సంయుక్తంగా కాలుష్యాన్ని నియంత్రించే దిశగా మరో అడుగు ముందుకు వేసినట్లు వీఎంసీ అడిషనల్ కమిషనర్ కేవీ.సత్యవతి తెలిపారు. అర్థ గ్లోబల్, ముంబై, ది ఎనర్జీ రిసోర్సెస్ ఇన్స్టిట్యూట్ న్యూఢిల్లీ సభ్యులతో ఆమె మంగళవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వాయు కాలుష్య నియంత్రణకు, ఈ బృందం మంగళ, బుధవారాల్లో నగరంలోని వాయు కాలుష్యానికి లోనయ్యే రెండు ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాలపై ఒక పైలెట్ స్టడీ నిర్వహిస్తారని, దీని ద్వారా కాలుష్యానికి ముఖ్య కారకాలు గుర్తించి వాటిని అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలను సూచిస్తారన్నారు. అర్థ గ్లోబల్ మరియు టెర్రి నుండి వచ్చిన నిపుణుల జ్ఞానాన్ని ఉపయోగించి, వాయు కాలుష్యం వల్ల మనం ఎదుర్కొంటున్న సమస్యలను సులభంగా పరిష్కరించుకోవచ్చని ఈ పైలెట్ ప్రాజెక్టు అధ్యయనం ద్వారా నగర పౌరులకు ఆరోగ్యకరమైన జీవనాన్ని కల్పించగలమని తెలిపారు. ఈ సమావేశంలో ముంబైకి చెందిన ప్రిన్సిపాల్ వివేక్, కన్సల్టెంట్ సునంద, న్యూ ఢిల్లీ ఎయిర్ క్వాలిటీ రీసెర్చ్ డివిజన్‌కు చెందిన డాక్టర్ అంజు గోయల్, అసోసియేట్ డైరెక్టర్ శివాణి శర్మ, అసోసియేట్ ఫెలో, జస్టిన్ జాకోబ్-రీసెర్చ్ అసోసియేట్ కన్సల్టెంట్ శశితివారి పాల్గొన్నారు.

పంటల నష్ట నివారణకు సంరక్షణ చర్యలు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : డాక్టర్ కే ఎల్ కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా అధిక వర్షపాతంతో తేమతో పత్తి పైరుకు నష్ట నివారణ కు సంరక్షణ చర్యలు, జాగ్రత్తలు గురించి మంగళవారం రైతులకు పలు సూచనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకర్లతో మాట్లాడుతూ పెనుగంచిప్రోలు, ముక్కపేట, షేర్ మహమ్మద్ పేట గ్రామ ప్రాంతాలలో రైతు పొలాలను సందర్శించి అధిక వర్షాల వలన ప్రతి పైరు బరువు నేలల్లో పల్లపు ప్రాంతంలో అధిక తేమ వలన ఎర్రబడినట్లు గుర్తించామని తెలిపారు. అలాగే రైతులకు వర్షం తగ్గిన వెంటనే ఎకరానికి 25 కిలోల యూరియా మరియు 20 కిలోల పొటాష్ ఎరువు లను అందించాలని.ఆ తర్వాత సూక్ష్మ పోషక లోప నివారణ కొరకు మల్టీకే, ఫార్ములా 4, పొటాషియం నైట్రేట్ వంటి సూక్ష్మ పోషకాలు కలిగిన ఎరువులను పై పాటుగా పిచికారి చేయాలని. తెలిపారు. ఈ క్షేత్ర సందర్శనలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ కృష్ణంరాజు, డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ రాజశేఖర్, వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ వెంకటేశ్వర్లు లు, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సి. భవాని, రైతులు, వ్యవసాయ విస్తరణ సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయితీరాజ్ కమిషనర్ కృష్ణ తేజకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-విజయవాడ: ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ నూతన కమిషనర్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన వీఆర్ కృష్ణ తేజను మంగళవారం స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తాడేపల్లిలో పీఆర్‌అండ్‌ఆర్డీ శాఖ ప్రధాన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం అధ్యక్షులు చిలకలపూడి పాపారావు, ఆంధ్రప్రదేశ్ పంచాయతీ పరిషత్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు సంయుక్త ఆధ్వర్యంలో కేరళ రాష్ట్రం నుంచి వచ్చిన నూతన కమిషనర్ వీఆర్ కృష్ణ తేజని మర్యాదపూర్వకంగా ఛాంబర్‌లో కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్చం ఇచ్చారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో సర్పంచులతో సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. మంచాల సర్పంచ్ చందు వెంకట సాంబశివరావు, తురకపాలెం పాలెం సర్పంచ్ సూర్య ప్రకాష్. గొడవర్రు సర్పంచ్ బీరం జానకి దేవి,బ్రాహ్మణ కోడూరు సర్పంచ్ అశోక్ కుమార్,. వెంగళాయపాలెం సర్పంచ్ ఎస్ లలిత కుమార్ మేడికొండూరు సర్పంచ్ పూల నాగమణి చల్ల వారి పాలెం సర్పంచ్ ఆరుదల సాంబశివరావు, జొన్నలగడ్డ సర్పంచ్ మబ్బు శిరీష సుధాకర్,సర్పంచ్ బుచ్చిబాబు, సర్పంచ్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

PASSPORT MISSING

I, SUGGALA SAI PRAVEEN KUMAR, S/o Shri SUGGALA VENKATESWARA RAO. residing at 7-37, SATTUPALLI ROAD, VISSANNAPETA-521215. have lost my Original passport No. while traveling from kondaparva to vissannapeta in auto on 20-07-2024 Anybody found please inform. 9885691803

CHANGE OF NAME

I, PONNAGANTI PAMRUTHA NAGAVASAVI SITAMAHALAKSHMI (Old Name), W/o. GUDAVALLI VIJAYA KRISHNA SAI, resident of 9/65-1, Post office Road, Mylavaram- 521230, A.P. I have Changed my name as GUDAVALLI AMRUTHA SITAMAHALAKSHMI (New Name), W/o. GUDAVALLI VIJAYA KRISHNA SAI, Henceafter my name is Known as GUDAVALLI AMRUTHA SITAMAHALAKSHMI (New Name), W/o. GUDAVALLI VIJAYA KRISHNA SAI for all purposes.

BAJAJ FINANCE

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీసు ఎక్స్‌టెన్షన్: 3వ అంతస్తు, పంచశీల్ టెక్ పార్క్, విమన్ నగర్, పూణె-411014, మహారాష్ట్ర.
రిజిస్టర్డు ఆఫీసు: కేరాఫ్ బజాజ్ ఆటో లిమిటెడ్ కాంప్లెక్స్, ముంబయి-పూణె -411035, మహారాష్ట్ర. ఇండియా.
బ్రాంచి పేరు: విజయవాడ-2వ అంతస్తు, డోర్ నం.32-9-17, మధు మహాలక్ష్మి చాంబర్స్, జమ్మిచెట్టు సెంటర్ దగ్గర, మొగల్‌రాయిపురం, విజయవాడ-520010.

స్వాధీనతా ప్రకటన

[illegible]

రుణ ఖాతా నం./రుణగ్రహీతల/తాకట్టుదారుల/హామీదారు పేరు (ఎలఎఎన్ నం. బ్రాంచి పేరు)	సెక్యూర్డ్ అసెట్(స్థిరాస్తి) వివరణ	డిమాండ్ నోటీసు తేది& మొత్తాలు	లోన్ నంబరు(లు)	లాంఛనప్రాయ స్వాధీనతా తేది
బ్రాంచి పేరు: విజయవాడ, 1. శ్రీ సూర్య సీ ఫుడ్స్, దీని యజమాని ద్వారా, నివాసం: డోర్ నం.1, జయపురం, జంతమిల్లి, అముదాలపల్లి గ్రామం, జంతుపల్లి మండలం, కృష్ణా జిల్లా-521324. సంప్రదించు నం.: 6300933884, ఇ-మెయిల్: SURYASEAFOODS@GMAIL.COM మరియు: డోర్ నం.5-107, అసెస్మెంట్ నం. 356, ఆర్.ఎస్.నం.64/2, మాలెల్లిపల్లి గ్రామం, అముదాలపల్లి గ్రామ పంచాయతీ, జయపురం గ్రామం, జంతమిల్ మండలం, కృష్ణా, అం.ప్ర.-521324. 2. శ్రీసుబాబు దూదల తండ్రి పెద్దిస్వాముల దూదల, నివాసం: ఫ్లాట్ నం.505, అరవలి అపార్ట్మెంట్, నారాయణపురం కాలనీ, పోరంకి రూరల్, కృష్ణా-521137. సంప్రదించాల్సిన నం.-6300933884, ఇ-మెయిల్:SURYASEAFOODS@GMAIL. COM మరియు: నివాసం: జయాపురం పోస్టు, అముదాలపల్లి, అముదాలవల్లి, కృష్ణా, ఆం.ప్ర.-521324 మరియు: నివాసం: 13-124, గుడివాడ-521137. సంప్రదించాల్సిన నం.:6300933884, ఇ-మెయిల్-SURYASEA FOODS@GMAIL. COM 4. దూదల గిరీష్‌బాబు తండ్రి దూదల శ్రీసుబాబు, నివాసం: ఫ్లాట్ నం.505, అరవలి అపార్ట్మెంట్, నారాయణపురం కాలనీ, పోరంకి రూరల్, కృష్ణా-521137. సంప్రదించాల్సిన నం.-6300933884, ఇ-మెయిల్: SURYASEA FOODS @GMAIL. COM మరియు: నివాసం: జయాపురం పోస్టు, అముదాలపల్లి, అముదాలపల్లి, కృష్ణా, అం.ప్ర.-521324 మరియు: నివాసం: 13-124, గుడివాడ-521137.	ఉమ్మడి ఏరియాలు (ఏరియా విస్తీర్ణం-478.25చ.గ.లు)లో సరాసరి వాటాతోపాటు అముదాలపల్లి గ్రామ పంచాయతీ, జయపురం గ్రామం, జంతమిల్లి మండలం, ఆం.ప్ర.-521324 వద్ద అసెస్మెంట్ నం.356, డోర్ నం.5-107 యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: సేల్ డీడ్ ప్రకారం: ఐటెం నం.1: తూర్పు: ఐటెం నం.2 ఆస్తి, (50'-0"), పడమర: తిరుమల శెట్టి వేంకటేశ్వర రావు ఆస్తి (51'-0"), ఉత్తరం: మండపాటి ముసిలి ఆస్తి (46'-6"), దక్షిణం: ముక్కు నాగేంద్రం ఆస్తి (46'-6"), ఐటెం నం.2: తూర్పు: సిమెంట్ రోడ్ (49'-0"), పడమర: ఐటెం నం.1 ఆస్తి (50'-0"), ఉత్తరం: మండపాటి ముసిలి ఆస్తి (39'-6"), దక్షిణం: కోడూరు ఆనంద రావు ఆస్తి (39'-6"), వాస్తవంగా: తూర్పు- సిమెంట్ రోడ్ (50'-0"), పడమర: ఖాళీ సైటు (50'-0"), ఉత్తరం: ఖాళీ సైటు (87'-0"), దక్షిణం: భవనము (87'-0")	08.04.2024 & రూ. 27,04,381/- (రూపాయలు ఇరువై ఏడు లక్షల నాలుగు వేల మూడు వందల ఎనభై ఒకటి మాత్రమే)	IAN: P409PBS 4601845	18.07.2024

[illegible]

ప్రదేశం: ఆం.ప్ర, తేది: 24.07.2024 — మెసర్స్ బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున-అధీకృత అధికారి.

ప్యారిస్ ఒలంపిక్స్‌కు శిక్షణ ప్రారంభించిన భారత ఆర్చరీ

-పురుషుల, మహిళల జట్లు

– చెరుకూరి వోల్గా ఆర్చరీ ఫీల్స్ లో శిక్షణ పొందుతున్న ధీరజ్ టీం

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : జూలై 25వ తేదీ నుండి పారిస్ నగరంలో గల ఇనా వ్యాలీడ్స్ ప్రధాన ఆర్చరీ ప్రాంగణంలో ఆర్చరీ ప్రాక్టీస్ ను చెరుకూరి ఓల్గా ఆర్చరీ అకాడమీ శిక్షణ పొందిన ఆర్చర్ బొమ్మదేవర ధీరజ్ తన టీమ్ సభ్యులైన తరుణ్ దీఫ్ రాయ్, ప్రవీణ్ జాదవ్, మహిళా టీమ్ సభ్యులైన దీపికాకుమారి, అంకితభగత్, భజనకౌర్ లు సోమవారం మధ్యాహ్నం నుండి ప్రాక్టీసు ప్రారంభించారు. ఈ ప్రాక్టీస్ ద్వారా జూలై 25 తేదీన సాయంత్రం గం॥ 5-45 ని?లకు జరిగే మెన్ ర్యాంకింగ్ 70o70 పోటీలలో 72 బాణాలతో 720 పాయింట్లకు ధీరజ్ తన జట్టు సభ్యులతో కలిసి పోటీ పడతారు. వీరితో పాటు భారత మహిళా జట్టు సభ్యుల కూడా వారు 25వ తేదీ మధ్యాహ్నం 1-00 గం?కు జరిగే ర్యాంకింగ్ పోటీలలో తలపడనున్నారు. 25వ తేదీన వచ్చే వ్యక్తిగతంగా సాధించిన పాయింట్ల ద్వారా టీమ్, వ్యక్తిగత, మిక్స్ ర్యాంకింగ్లు నిర్ణయించబడతాయి. 28వ తేదీన ఇదే మైదానంలో జరిగే టీమ్ విభాగంలో భారత సభ్యులు (ఆర్చర్) పొందే ర్యాంకింగ్ ద్వారా 28వ తేదీన ఇతర దేశాలతో పోటీ పడి త్రివర్ణ పతకాన్ని ఆర్చరీలో అత్యున్నత స్థాయికి తీసుకువెళ్ళాలని విజయవాడకు, రాష్ట్రాన్నికి, దేశాన్నికి ఒలింపిక్స్లో మంచి ఫలితాలను తీసుకురావలని బొమ్మదేవర ధీరజ్ను తన జట్టు సభ్యులను విజయవాటిక నివాసిని కనకదుర్గమ్మ ఆశీస్సులు అందజేయాలని చెరుకూరి ఓల్గా ఆర్చరీ అకాడమీ అధ్యక్షులు ,ఛీఫ్ చెరుకూరి సత్యనారాయణ , కె.జడ్.ఎ.ఎ. అధ్యక్షులు వి.వి.వేణుగోపాలరావు , కె.జడ్.ఎ.ఎ. కార్యదర్శి చెరుకూరి కృష్ణాకుమారి, బొమ్మదేవర శ్రావణ్ కుమార్, బెవర వెంకటరమణలు భారత జట్టుకు శుభాకాంక్షలు తెలియజేసారు.

అలనాటి రామచంద్రుడు చిత్ర యూనిట్ సందడి

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : విజయవాడ నగరంలో అలనాటి రామచంద్రుడు చిత్ర యూనిట్ సందడి చేసింది. అద్భుతమైన ప్రేమ కావ్యాన్ని ఆగస్టు రెండున ప్రేక్షకుల ముందుకు తీసుకురాన్నామని ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల ప్రేక్షకులు వీక్షించి ఆదరించాలని హీరో కృష్ణవంశీ కోరారు. బందర్ రోడ్ లోని ఒక హెూటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిత్ర హీరో కృష్ణవంశీ మాట్లాడుతూ తెలుగులో తాను అలనాటి రామచంద్రుడు చిత్రంతో చిత్రసీమకు హీరోగా పరిచయం అవుతున్నట్లు తెలిపారు. దర్శకుడు ఆకాష్ ఈ చిత్రాన్ని ఒక అద్భుతమైన ప్రేమ కావ్యంగా మలిచారని తెలిపారు. ప్రతి సన్నివేశం ప్రేక్షకులకు ఎంతగానో ఆకట్టుకునే విధంగా ఉంటుందని తెలియజేశారు. ఈ చిత్రంలో సీనియర్ నటులు నటిస్తున్నారని ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించడం సంతోషంగా ఉందన్నారు. ఆగస్టు 2న తెలుగు రాష్ట్రాల్లో చిత్రం విడుదల కానుందని ఈ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలని కోరారు. ఈ చిత్రంలో పాటలు వినసొంపుగా ఉంటాయని చెప్పారు ప్రముఖ నిర్మాత దిల్ రాజ్ తమ చిత్రాన్ని రిలీజ్ చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. చిన్న చిత్రాలను ప్రేక్షకులు ఆదరించి వర్ధమాన నటీనటులను ప్రోత్సహించాలని ఆయన కోరారు. అనంతరం హీరోయిన్ మోక్ష మాట్లాడుతూ లక్కీ లక్ష్మణ్ చిత్రంతో తెలుగు చిత్రసీమలో అడుగు పెట్టడం జరిగిందన్నారు.అలనాటి రామచంద్రుడు చిత్రంలో హీరోయిన్గా నటించే అవకాశం దర్శకుడు ఆకాష్ కలిపించారని చెప్పారు. సీత ప్రేమను దక్కించుకునేందుకు రాముడు పడిన కష్టాలను అలనాటి రామచంద్రుడు చిత్రంలో దర్శకుడు ప్రేక్షకులకు సరికొత్త రీతిలో చూపించనున్నారని పేర్కొన్నారు. ఆగస్టు రెండున తమ చిత్రం రిలీజ్ కానందుని ప్రేక్షకులు చిత్రాన్ని తప్పక వీక్షించి ఆదరించాలని కోరారు. తధనంతరం దర్శకుడు ఆకాష్ మాట్లాడుతూ అలనాటి రామచంద్రుడు చిత్రంతో తాను దర్శకుడిగా వెండితెరకు పరిచయం అవుతున్నానని చెప్పారు. నూతన నటీనటులతో చిత్రాన్ని నిర్మించడం జరిగిందన్నారు. అందమైన లొకేషన్ లలో గ్రామీణ వాతావరణం లో తీసిన సన్నివేశాలు ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆగస్టు రెండున అలనాటి రామచంద్రుడు చిత్రం విడుదల కానుందని తెలుగు రాష్ట్రాల ప్రేక్షకులు తమ చిత్రాన్ని వీక్షించి తమన్న ప్రోత్సహించాలని ఆయన కోరారు. విలేకరుల సమావేశంలో నటీమణులు దివ్యశ్రీ,స్నేహ పాల్గొన్నారు.

తొలి త్రైమాసికంలో ఐడీబీఐ బ్యాంక్ కు రూ.1,719 కోట్ల నికర లాభాలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం ఫలితాలను ఐడిబిఐ బ్యాంక్ ప్రకటించింది. ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో నికర లాభం రూ.1,719 కోట్లుగా ఉండగా, ఇది ఏడాది నుంచి ఏడాదికి 40 శాతం బలమైన వృద్ధిని నమోదు చేసింది. నిర్వహణ లాభం రూ.2,076 కోట్లుగా ఉంది. మొత్తం వడ్డీ రాబడి 4.18 శాతం వద్ద నమోదు కాగా, క్యూ1-2024లో రూ.3,998 కోట్ల నుంచి క్యూ1-2025లో నికర వడ్డీ ఆదాయం రూ.3,233 కోట్లుగా ఉంది. ఏడాది నుంచి ఏడాదికి 209 బీపీఎస్ వృద్ధితో సీఆర్ఏఆర్ 22.42 శాతం వద్ద ఉంది. ఆస్తులపై రాబడి 1.83 శాతం, ఏడాది నుంచి ఏడాదికి వృద్ధి 34 బీపీఎస్, రిటర్న్ ఆన్ ఈక్విటీ 19.87 శాతం కాగా ఏడాది నుంచి ఏడాదికి ఇది 123 బీపీఎస్ వృద్ధి చెందింది. జూన్ 30, 2023 నాటికి 0.44 శాతం నుంచి నికర ఎన్పీఏ 0.23 శాతం, స్థూల ఎన్పీఏ జూన్ 30, 2023 నాటికి 5.05 శాతం నుంచి 3.87 శాతానికి చేరుకుంది.

ఆయిల్ పామ్‌పై అపోహలను పారద్రోలాలి

విశాలాంధ్ర -విజయవాడ (వన్ టౌన్): దేశీయంగా ఆయిల్ పామ్ రైతుల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వాలు, పరిశ్రమ మరింత కలిసికట్టుగా పని చేయాల్సిన సమయం వచ్చిందని ఇటీవల న్యూఢిల్లీలో నిర్వహించిన ఇండియన్ వెజిటెబుల్ ఆయిల్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ సదస్సులో గోద్రెజ్ ఆగ్రోవెట్‌లో (జీఏవీఎల్) భాగమైన ఆయిల్ పామ్ ప్లాంటేషన్ (ఓపీపీ) బిజినెస్ విభాగం తెలిపింది. “ఆయిల్ పామ్‌పై చాలా అపోహలు ఉన్నాయి. ఆరోగ్యం నుంచి రైతుల ఆదాయం వరకు, మరింత ఎక్కువ నీటిని వినియోగించడం నుంచి అడవుల నరికివేత వరకు దీనివల్ల ఎన్నో ప్రతికూల ప్రభావాలు ఉన్నాయనే అభిప్రాయాలు నెలకొన్నాయి. ఒక పరిశ్రమగా, అంతా కలిసి ఈ అపోహలను పారద్రోలాల్సిన బాధ్యత మనపై ఉంది” అని సదస్సులో పాల్గొన్న సందర్భంగా గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్‌లో భాగమైన ఆయిల్ పామ్ బిజినెస్ సీఈవో సౌగత నియోగి తెలిపారు.

నకిలీ విడిభాగాలపై ఉక్కుపాదం మోపిన పియాజియో ఇండియా

విశాలాంధ్ర -విజయవాడ (వన్ టౌన్): తమ కస్టమర్ల ప్రయోజనాలను పరిరక్షించడం తో పాటుగా బ్రాండ్ యొక్క చిత్తశుద్ధిని చూపే నిర్ణయాత్మక చర్యగా, పియాజియో ఇండియా విజయవాడలో నకిలీ పియాజియో విడిభాగాల ఉత్పత్తి పంపిణీకి వ్యతిరేకంగా భారీ స్థాయిలో చట్టపరమైన దాడులను నిర్వహించింది. వినియోగదారుల భద్రత, ఉత్పత్తి విశ్వసనీయత ప్రధాన ప్రాధాన్యతలుగా, నకిలీ విడిభాగాల సమస్య పై కఠినమైన చట్ట చర్యల చురుకుగా పియాజియో పోరాడుతోంది. విజయవాడ పోలీసు కమిషనర్ మార్గదర్శకత్వంలో, స్థానిక పోలీసుల సహకారంతో ఇటీవల విజయవాడలో జరిపిన దాడిలో నిందితులను అరెస్టు చేయడంతోపాటు 350కి పైగా నకిలీ విడిభాగాలు మరియు ఉపకరణాలతో పాటుగా నకిలీ ప్యాకేజింగ్ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించండి

విశాలాంధ్ర-అవనిగడ్డ : సాంఘీక సంక్షేమ, బిసి వెల్ఫేర్ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని జనసేన ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు అన్నారు. సోమవారం రాత్రి ఎస్.సి బాలుర వసతి గృహం 2 ను రాయపూడి విద్యార్థులను పలకరించి వసతి గృహాన్ని తనిఖీ చేసి, ప్రభుత్వం ఇస్తున్న మెనూ ప్రకారం విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తపరచి మాట్లాడారు. విద్యార్థులతో సహబంక్తి భోజనం చేయడం జరిగిందని, వసతి గృహాల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించడం వల్ల దాదాపుగా బిల్డింగ్‌లు స్లాబ్ పెచ్చులుగా ఊడిపోయి శిధిలావ్యవస్థకు చేరుతున్నాయన్నారు. విద్యార్థులు వినియోగిస్తున్న బాత్‌రూమ్‌లు, విద్యార్థుల భోజనం డైనింగ్ హాల్ కూడా శిధిలావ్యవస్థకు చేరాయని,కనీసం ప్రభుత్వం వసతి గృహాల్లోని డైనింగ్ హాల్, బాత్‌రూమ్‌లు కూడా అభివృద్ధి చేయకపోవడం బాధాకరం అన్నారు. విద్యార్థులు విశ్రాంతి తీసుకునే గదులు పెంచవలసిన అవసరం ఉందని, హాస్టల్స్‌లో ఉన్న ప్రధాన సమస్యలను నియోజకవర్గ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందని, సమస్యను వెంటనే పరిష్కరిద్దాం అని చెప్పినట్లుగా తెలిపారు. గత ప్రభుత్వం విద్యార్థుల వసతి గృహాలను నిర్లక్ష్యం చేసినా సౌకర్యాలను ప్రస్తుత కూటమి ప్రభుత్వం తప్పకుండా పరిష్కారం చేస్తుందన్నారు. వసతి గృహాలలోని విద్యార్థులకు కావలసిన కనీస మౌలిక సదుపాయాల విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి నియోజకవర్గంలోని అన్ని వసతి గృహాల్లో మౌలిక సౌదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. వసతి గృహ అధికారులు విద్యార్థుల పట్ల మంచి స్నేహ భావంతో ఉండటం సంతోషకరమైన విషయం అని, అధికారులు కూడా స్పందిస్తూ, వసతి గృహాల్లోని సమస్యలను ఎప్పటికప్పుడు ఎం.ఎల్.ఎ బుద్ధప్రసాద్ దృష్టికి తీసుకురావాలని కోరారు.

త్రివేణి విద్యార్థులకు బంగారు పతకాలు

విశాలాంధ్ర-గుడివాడ : ఇటివల మైసూర్‌లో జరిగిన భగవద్గీత జాతీయస్థాయి పోటిలలో త్రివేణి విద్యార్థి కె.వెంకటనాగ అక్షయకు బంగారు పతకం, యోగ దినోత్సవాన్ని పురష్కరించుకుని స్థానిక కైకల కళామందిరంలో జరిగిన యోగ ప్రాముఖ్యత - ప్రయోజనలపై నిర్వహించిన వ్యాసరచన పోటిలలో తమ విద్యార్థి ఎం.దివ్యశ్రీ ప్రథమ బహుమతి, పి.మోక్షితక్‌కు ద్వితియ బహుమతులు సాధించడం గొప్ప విషయమాని పాఠశాల ప్రిన్సిపల్ ఎస్.శివశంకర్ తెలిపారు. మంగళవారం స్థానిక పాటిమిద గల త్రివేణి ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో వివిధ పోటిలలో బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందించే కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శంకర్ మాట్లాడుతూ జాతీయస్థాయి, రాష్ట్రస్థాయిలో జరిగిన వివిధ పోటిలలో తమ పాఠశాల విద్యార్థులు బంగారు, ప్రథమ స్థానంల్లో నిలిచి బహుమతులు సాధించడం గుడివాడకే గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిశ్రమలకు రాయితీలపై విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ హర్షం

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 సంవత్సరాలకు ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆశాజనకంగా ఉందని విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు కొనకళ్ల విద్యాధరరావు పేర్కొన్నారు. వేతన జీవులకు ఊరటనిస్తూ ఆదాయపు పన్ను పరిమితిని స్వల్పంగా పెంచడం, స్టాండర్డ్ డిడక్షన్ పరిమితి పెంచడం హర్షించదగ్గ పరిణామమన్నారు. ఇంధన భద్రత, పరివర్తన కోసం కొత్త పాలసీ తీసుకురావడం, ఏపీ రాజధాని అభివృద్ధికి రూ.15వేల కోట్ల రూపాయల నిధుల కేటాయింపు, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి సహాయం, పరిశ్రమల ఏర్పాటు కోసం ప్రత్యేక రాయితీలు, విశాఖ-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధికి నిధులు, ఉపాధి కల్పన, నైపుణ్య శిక్షణ, ఎంఎస్ఎంఇ రంగాలపై ప్రత్యేక దృష్టి, 2 లక్షల కోట్ల రూపాయల వ్యయంతో 4.1 కోట్ల మంది యువతకు ఉపాధి, నైపుణ్య శిక్షణ ఇస్తామని ప్రకటించడం రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడుతుందని విద్యాధరరావు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ హర్షం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతరామన్ 2024-2025 సంవత్సరాలకు ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆశాజనకంగా ఉందని ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు వక్కలగడ్డ భాస్కరరావు పేర్కొన్నారు. వేతన జీవులకు ఊరటనిస్తూ ఆదాయపు పన్ను పరిమితిని స్వల్పంగా పెంచడం, స్టాండర్డ్ డిడక్షన్ పరిమితి పెంచడం హర్షించదగ్గ పరిణామం అన్నారు.ఏపీ రాజధాని అభివృద్ధికి రూ.15 వేల కోట్ల రూపాయల నిధులు కేటాయింపు, పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి సహాయం, పరిశ్రమల ఏర్పాటు కోసం ప్రత్యేక రాయితీలు, విశాఖ-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధికి నిధులు, ఉపాధి కల్పన, నైపుణ్య శిక్షణ,ఎమ్ఎస్ ఎమ్ఈ రంగాలపై ప్రత్యేక దృష్టి, 2 లక్షల కోట్లరూపాయల వ్యయంతో 4.1 కోట్ల మందియువతకు ఉపాధి ఇస్తామని ప్రకటించడం రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడుతుందని వక్కలగడ్డ భాస్కరరావు ఆశాభావం వ్యక్తం చేశారు

బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్‌కు ఉపశమనం లభించింది

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : చాలా సంవత్సరాల తర్వాత కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ కి ఉపశమనం లభించడం సంతోషదాయకంగా ఉందని ఎన్టీఆర్ జిల్లా ఎన్జీవో సంఘం అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ తెలిపారు.ప్రధానంగా అమరావతికి 15000 కోట్లు సాయం ప్రకటించటం ఆంధ్రప్రదేశ్‌కు ఎంతో ఒక రిలీఫ్ నిచ్చే అంశం. సాయం తిరిగి చెల్లింపు విషయంలో స్పష్టత రావాల్సి ఉందన్నారు.పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడానికి అవసరమైన పూర్తి నిధులు అందింస్థామని ప్రకటించటం మంచి పరిణామం అన్నారు.కొప్పర్తి, ఓర్వకల్లు తదితర పారిశ్రామిక నూడుల అభివృద్ధికై అవసరమైన నిధులు కేటాయించడం రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు.ఉద్యోగస్తులకు సంబంధించి ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నప్పటికీ స్టాండర్డ్ డిడక్షన్ ర్స్.50,000 నుంచి 75 వేలకు పెంచడం,ఐటీ స్లాబుల మార్పు, మూడు లక్షల వరకు ఆదాయానికి టాక్స్ నిల్ చేయటం,ఫ్యామిలీ పెన్షన్ పై ఆధారపడిన వారికి మినహాయింపు 15 వేల నుంచి 25 వేల పెంచడం వేతన జీవులకి ఆశించినంత కాకపోయినా కొంత ఉపశమనం కలిగించే అంశాలుగానే ఉన్నాయన్నారు.

25న మినీ జాబ్ మేళా

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఈనెల 25న ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో మినీ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి విక్టర్‌బాబు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళా కార్యక్రమంలో మెడ్ ప్లస్, ట్రైమ్స్, జీనియస్, ధృవంత సొల్యూషన్స్, మీకవెల్, ఓజోన్ సెక్యూరిటీ తదితర కంపెనీల్లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని 10వ తరగతి, ఐటీఐ, డిగ్రీ పూర్తి చేసిన 18ఏళ్లు నుంచి 30 ఏళ్లలోపు నిరుద్యోగుల పూర్తి బయోడేటా ధృవ పత్రాలు జిరాక్స్ కాపీలు, ఆధార్ కార్డుతో నేరుగా ఇంటర్వ్యూలకు హాజరు కావాలని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు రూ.12వేలు నుంచి రూ.20వేలు వరకు వేతనం లభిస్తుందని తెలిపారు. ఈ జాబ్ మేళాను ఉమ్మడి కృష్ణాజిల్లా నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాలతకు 8142416211 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

భారత ప్రధాని నరేంద్ర మోదీకి మండలి ధన్యవాదాలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : భారత ప్రధాని నరేంద్ర మోదీకి రాష్ట్రానికి నిధులు కేటాయించిన సందర్భంగా శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకం ఎన్నికల్లో ఇచ్చిన మహోన్నత తీర్పును గౌరవించి, ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా రాష్ట్రానికి నిధులు కేటాయించిన నరేంద్ర మోదీకి మంగళవారం మండలి ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తమ బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గురించి ప్రత్యేకించి ప్రస్తావించి నిధులు కేటాయించడం హర్షదాయకం అన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి 15 వేల కోట్లు కేటాయించడం, పోలవరం ప్రాజెక్టుకు సంపూర్ణ సహకారం అందిస్తామని ప్రకటించడం రాష్ట్ర ప్రజలకు హర్షదాయకం అన్నారు. విశాఖపట్నం- చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ నిర్మాణానికి సహాయం, గ్రామీణ అభివృద్ధి పథకాలకు రూ 2.66 లక్షల కోట్లు ప్రకటన, ఆక్వా సాగుకు ప్రోత్సాహం, పూర్వోదయ పథకం ద్వారా రాష్ట్రానికి ప్రత్యేక ప్రాజెక్టులు మంజూరు చేస్తామనే ప్రకటనలు రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేస్తాయన్నారు. నీరు, విద్యుత్, రైల్వే,రోడ్లు, ప్రాజెక్టులకు దశల వారిగా నిధులు, రాష్ట్రంలో మౌలిక సౌకర్యాల కల్పనకు ఉపకరిస్తాయన్నారు. కూటమిలో బిజెపిని చేర్పించిన జనసేన పార్టీ అధినేత, డిప్యూటి సి.ఎం కొణిదెల పవన్ కళ్యాణ్ దూరదృష్టి, దార్శనికుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రంతో రాష్ట్రాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని, తమకే అధికార పధవులు వద్దని చెప్పి ప్రధాని నరేంద్ర మోడీని రాష్ట్రం వైపు చూసేలా చేయడంతో రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ద్వారా ఈ స్థాయిలో నిధులు మంజూరు సాధ్యం అయ్యిందన్నారు.

సత్యమ్మ శాఖంబరి ఉత్సవాలు ముగింపు

విశాలాంధ్ర-నందిగామ: అమ్మవారి ఆలయం లో శాకంబరీ ఉత్సవాలు మంగళవారం ఘనంగా ముగిశాయి, ఆలయ ఈవో పామర్తి సీతారామయ్య పర్యవేక్షణలో ఆలయ అర్చక స్వాముల నందిగామ సుబ్బా రావు శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛా రణ నడుమ శ్రీ సత్యమ్మ అమ్మవారి కి ప్రత్యేక అలంకరణలు కుంకుమార్చన పూజలు వైదిక సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా నిర్వహించారు.ఆలయ ప్రాంగణంలో శాకంబరీ ఉత్సవాలు ముగింపు సందర్భంగా అన్న వితరణ కార్యక్రమాన్ని మాజీ హెూం మంత్రి వసంత నాగేశ్వరావు ప్రారంభించారు. ముందుగా శ్రీ సత్యమ్మ అమ్మవారిని దర్శించుకున్న వసంతకు ఆలయ ఈవో సీతారామయ్య అమ్మవారి పట్టు వస్త్రం, ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్ర మంలో పలు ప్రాంతాలభక్తులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో ఏపీకి ఎక్కువగా నిధులు

విశాలాంధ్ర-గుడివాడ : కేంద్రం మంత్రి నిర్మాల సీతారమన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ జన రంజకంగా ఉందని ప్రతేకంగా బడ్జెట్‌లో ఎంపికి అగ్రపీట వేయడం అభినందనీయమాని బిజెపి జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజబాబు అన్నారు. మంగళవారం స్థానిక బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2024 - 2025 వార్షిక బడ్జెట్ జన రంజికంగా ఉందన్నారు. బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్‌కి అగ్ర పీట వేసి అమరావతికి రూ.15,000 కోట్లు కేటాయించడం పట్ల ఆంధ్ర ప్రజలందరూ కూడా హర్షం వ్యక్తం చేసున్నరన్నారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న తెలుగు ప్రజల గుండెచప్పుడు పోలవరం ప్రాజెక్టు కూడా నిధులు మంజూరు చేస్తామని చెప్పటం స్వాగతించదగిన విషయమన్నారు. ఈ బడ్జెట్ గత పది సంవత్సరాలు బడ్జెట్ కంటే భిన్నంగా ఉందన్నారు. బంగారం, వెండిపై ఆరు శాతం కస్టమ్స్ పన్ను తగ్గించడం మధ్యతరగతి కుటుంబాలకు ఊరటన్నారు. క్యాన్సరు రోగులు ఉపయోగించే మందులు ధరలు తగ్గించటం మంచి నిర్ణయమన్నారు. విభజన చట్టం ప్రకారం హామీని నెరవేర్చే దిశగా కేంద్ర బడ్జెట్ ఉందన్నారు. మొబైల్ ఫోన్లు అనుబంధ పరికరాలపై 15శాతం కస్టమ్స్ డ్యూటీ తగ్గిపోవడం వలన పేదవారికి ఊరటన్నారు. చాలా కాలం తర్వాత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పెద్ద స్థాయిలో నిధులు కేటాయించడం కూటమి విజయమన్నారు. మూడు లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు స్టాండర్ ఎలక్షన్లు 50 వేల నుండి 75 వేల రూపాయలు పెంచడం ఉద్యోగస్తులకు వ్యాపారస్తులకు లాభదాయకమన్నారు. ఏపీలోని వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ, రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు, ఏపీ విభజన చట్టంలో పేర్కొన్న మేరకు వెనుకబడిన ప్రాంతాలకు నిధులు ప్రకటించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి అంగడాల సతీష్, పార్లమెంట్ కన్వీనర్ సూరేలక్ష్మీగాంధీ, పట్టణాధ్యక్షుడు యర్రబోతు అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

రాజధానిలో పర్యటించిన మంత్రి నారాయణ

విశాలాంధ్ర-తుళ్ళూరు : రాష్ట్రంలో 100 రోజుల్లో 100 అన్న క్యాంటీన్‌లను ఏర్పాటయ్యేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని మునిసిపల్ శాఖా మంత్రి పొంగూరు నారాయణ చెప్పారు. మంగళ వారం రాజధాని అమరావతిలో సీఆర్‌డీఏ కమిషనర్ కాటమనేని భాస్కర్, స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్‌తో కలిసి మంత్రి పర్యటించారు. అమరావతి స్మార్ట్ సిటీలో భాగంగా నిర్మిస్తున్న పలు భవనాలను, వెంకటపాలెంలో నిర్మాణంలో ఉన్న అంగన్‌వాడీ, ఈ-హెల్త్ సెంటర్, మందడంలో అంగన్‌వాడీ భవనాన్ని ఆయన పరిశీలించారు. నిర్మాణాల పురోగతిపై అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తన మంత్రిత్వ శాఖ ద్వారా 203 అన్న క్యాంటీన్‌లు మంజూర య్యాయని, భోజనం సరఫరాకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయిందని మంత్రి చెప్పారు. అన్న క్యాంటీన్‌లలో భోజనం రూ.5లకే అందజేయడం జరుగుతుందని చెప్పారు. ఆగస్టు 15నాటికి అన్న క్యాంటీన్‌లను ప్రారంభించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఖజానా ఖాళీ అయిందని, గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేసిందని అన్నారు.రాజధానిలో 17 అంగన్‌వాడీ సెంటర్లు, 16 ఈ-హెల్త్ సెంటర్లు, 14 పాఠశాలలు, అన్ని సదుపాయాలతో కూడిన శ్మశాన వాటిక నిర్మిస్తున్నామన్నారు. వచ్చే నెలాఖరు లోగా భవనాలన్నీ పూర్తిచేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశాలిచ్చామని చెప్పారు. ఆగస్టు నెలాఖరుకు అన్నీ పూర్తి చేసి ముఖ్యమంత్రితో ప్రారంభం చేయిస్తామని మంత్రి చెప్పారు. కార్యక్రమంలో సీఆర్‌డీఏ అడిషనల్ కమిషనర్ కట్ట సింహాచలం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల హాజరు వంద శాతం ఉండాలి : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ప్రభుత్వ, మున్సిపల్ పాఠశాలల్లో ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదివే విద్యార్థుల హాజరు వంద శాతం పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి విద్యా శాఖాధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో ఎంఈఓలు, డిప్యూటీ ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులతో కలెక్టర్ మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ఎడ్యుకేషన్ సర్వేలో వివరాలు నమోదు కాని వాటిపై విద్యా శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. శాశ్వతంగా వలస వెళ్ళిన వారు, డబుల్ ఆధార్ ఉన్న వారి వివరాలను పూర్తిస్థాయిలో పరిశీలించి విద్యాశాఖ సైట్‌లో అప్‌డేట్ చేసేలా రాష్ట్రస్థాయి అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు ఒక పాఠశాలకు మారిన వెంటనే అక్కడ మ్యాపింగ్ అయ్యేలా విద్యాశాఖాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బడి మానివేసిన పిల్లల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు మాట్లాడి వారు బడికి వచ్చేలా చూడాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులందరూ యూనిఫామ్స్ ధరించి రావాలన్నారు. యూనిఫామ్‌తో పాటు టై, షూ, బ్యాగ్‌లు ధరించాలన్నారు. ఆగస్టు 1వ తేది నుంచి యూనిఫామ్ లేకుండా విద్యార్థులను పాఠశాలకు అనుమతించరాదన్నారు. విద్యార్థులే కాకుండా ఉపాధ్యాయులు కూడా వంద శాతం స్కూల్‌కు హాజరవ్వాలన్నారు. విద్యార్థి స్కూల్‌కి వచ్చిన మొదలు తిరిగి ఇంటికి వెళ్ళే వరకు ఉపాధ్యాయులదే బాధ్యత అని, ఎటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని, ఈ విషయమై ఎంఈఓలు వారి పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తెలియజేయాలన్నారు. మధ్యాహ్న భోజనం అందించే ఏజెన్సీలు నాణ్యమైన సరుకు అందించాలని, గ్రుడ్ల నాణ్యతను పరిశీలించాలని మెనూ ప్రకారం మీరు రాగి జావ, చిక్కిలను కూడా అందించాలని సూచించారు.ఈ సమావేశంలో సమగ్ర శిక్ష ఏపీడీ విజయలక్ష్మి, డిఈఓ కార్యాలయం ఏడీ నిర్మలా రాణి, డీవైఈఓ గుంటూరు, తెనాలి పి.వేంకటేశ్వరరావు, శాంత కుమారి, సీనియర్ హెచ్ డీసీఈబి సెక్రెటరీ తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

నోట్: ఈ వార్తకు యాడు ఆబ్లిగేషను ఉంది. ఫొటోతో ప్రచురించగలరు.

వైరల్ ఇన్ఫెక్షన్ల వల్లనే సీజనల్, శ్వాసకోశ వ్యాధులు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఈ సీజన్‌లో వైరల్ ఇన్ఫెక్షన్ల వల్లనే సీజనల్, శ్వాసకోశ వ్యాధులు ప్రబలుతాయని గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్)ఆసుపత్రి అసిస్టెంట్ ప్రొఫెసర్, పల్మనాలజిస్ట్ డాక్టర్ పి.వెంకట కళ్యాణ్ అన్నారు. ఈ సీజన్‌లో దగ్గు, జలుబు లాంటి శ్వాసకోశ వ్యాధులు రావటం సహజమని, వీటి కోసం అనవసరంగా యాంటీబయటిక్స్ వాడి మనలో ఉన్న వ్యాధి నిరోధక శక్తిని తగ్గించుకోవద్దని కోరారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'సీజనల్, శ్వాసకోశ వ్యాధులు'పై ఆరోగ్య సభ జరిగింది. ఈ సభకు కొండా శివరామిరెడ్డి అధ్యక్షత వహించారు. అనంతరం డాక్టర్ వెంకట కళ్యాణ్ మాట్లాడుతూ ఈ సీజన్‌లో ఎక్కడ చూసినా జ్వరాలు, దగ్గు, జలుబు వంటి వాటి వల్ల భయపడా ల్సిన అవసరం లేదన్నారు. రెండు రోజులు వేచి చూసి తగ్గకపోతేనే డాక్టరును సంప్రదించాలని కోరారు. మన ఇంటి చిట్కాలతోనే వ్యాధులు తగ్గుముఖం పడతాయని, భయపడి యాంటీ బయోటిక్స్ వాడటంతోనే ఇబ్బందులు ఎదుర వుతున్నాయని పేర్కొన్నారు. డాక్టర్‌ను సంప్రదించకుండా వాటిని వాడవద్దని, అసలు 70 శాతం వ్యాధులు మన శరీరంలో ఉన్న వ్యాధి నిరోధక శక్తి వల్లనే నయవుతాయని తెలిపారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలకు మందుల షాపులు, లేబరేటరీలు, డాక్టర్ల వద్దకు వెళ్ళాల్సిన అవసరం లేదన్నారు. ఎన్ఏబిఎల్ 'సర్టిఫికేషన్ ఉన్న ల్యాబ్ లనే సంప్రదించాలన్నారు.